
# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manantionalistvoice.com    epaper.manantionalistvoice.com





ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 96 | 02 సోమవారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


# ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం..
# 17 మంది మృతి

**మన నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్**



మహారాష్ట్రలో ఘోర ప్రమాదం సంభవించింది. నాగ్‌పూర్ జిల్లాలోని ఓ పేలుడు పదార్థాల తయారీ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో కనీసం 17 మంది మృతి చెందారని, పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మైనింగ్, పారిశ్రామిక అవసరాల కోసం ఈ కంపెనీ పేలుడు పదార్థాలను తయారు చేస్తుంది. ఉదయం 7 గంటల నుంచి 7:15 గంటల మధ్య ఫ్యాక్టరీలోని డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడులో గాయపడిన వారిని వెంటనే నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, పూర్తి వివరాలతో త్వరలో ఒక ప్రకటన విడుదల చేస్తామని కంపెనీ అధికారి ఒకరు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుల సంఖ్యపై భిన్నమైన నివేదికలు వస్తుండటంతో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# వచ్చే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం: పొంగులేటి

**మన నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:**

భద్రాద్రి జిల్లా చర్లలో నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు ప్రజా తీర్పు తమ వైపే వచ్చిందని, ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు తమకు మద్దతుగా నిలిచారని తెలిపారు. పాలెంవాగు పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తామని, వచ్చే నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఇరాన్‌కు ట్రంప్
# డెడ్లీ వార్నింగ్..!

- ప్రపంచం కనీవినీ ఎరుగని విలయాన్ని చూస్తారన్న ట్రంప్
- ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ విరుచుకుపాటు
- ఖమేనీ వంశం మొత్తాన్ని కబళించిన క్షిపణులు
- ఇరాన్ ప్రతీకార దాడులతో గల్ఫ్ దేశాల్లో మంటలు



పశ్చిమ ఆసియాలో యుద్ధ జ్వాలలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత ఆ దేశం ప్రతీకార దాడులకు దిగడంతో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత కఠినమైన హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్ గనుక దాడులు కొనసాగిస్తే, ఆ దేశం "చరిత్రలో ఇంతకు ముందెన్నడూ చూడని" భయంకరమైన దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

**ట్రంప్ ఘాటు హెచ్చరిక..**

ఖమేనీ మరణానికి ప్రతీకారంగా భారీ ప్రతీకార దాడులు చేస్తామని ఇరాన్ ప్రకటించిన నేపథ్యంలో ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో స్పందించారు. "ఇరాన్ ఈరోజు మునుపెన్నడూ లేనంత గట్టిగా కొడతామని చెబుతోంది. వారు ఆ పని చేయకపోవడమే మంచిది. ఒకవేళ వారు గనుక సాహసిస్తే, మేము వారిపై ప్రయోగించే శక్తి ప్రపంచం ఇప్పటివరకు చూడని రీతిలో ఉంటుంది" అని ట్రంప్ హెచ్చరించారు.

మిగతా 2లో...

## బీజేపీ పతనం ప్రారంభమైంది : కేజ్రీవాల్

**మన నేషనలిస్ట్ వాయిస్ న్యూఢిల్లీ :**



బీజేపీ పతనం ప్రారంభమైందని ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం ఆయన ఆదివారం జంతర్ మంతర్‌లో ఏర్పాటు చేసిన మొదటి బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ అవినీతిపరుడు అని, బీజేపీ పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మిత్రులారా.. ఇది జంతర్‌మంతర్. ఇక్కడి నుండే ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొట్టారు. జంతర్‌మంతర్‌కి ఈరోజు చారిత్రాత్మక రోజు కానుంది. నేటి తారీఖును గుర్తుంచుకోండి. నేటి నుండే బిజెపి పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది" అని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రధాని మోడీచర్యలు తీసుకోరు. ఎందుకంటే ఆయన వ్యక్తిగతంగా అవినీతిలో పాలుపంచుకుంటున్నారు లేదా ఆయన పార్టీ సభ్యులు లేదా స్నేహితులు భారీ స్కామ్‌లలో భాగస్వాములై ఉన్నారు. నేను అవినీతిపరుడిని కాదు. మోడీ అవినీతి చేస్తున్నారు" అని మండిపడ్డారు.

## ఇరాన్ సుప్రీం లీడర్ మృతి ధ్రువీకరించిన ఇరాన్ మీడియా

**హైదరాబాద్ : మన నేషనలిస్ట్ వాయిస్**



ఇరాన్‌కు గట్టి దెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇరాన్ మీడియా ధ్రువీకరించింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో శనివారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఖమేనీ కార్యాలయం లక్ష్యంగా జరిగిన భారీ దాడుల్లో ఆయన మరణించారని ఇరాన్ మీడియా పేర్కొంది. దీంతో 40 రోజుల పాటు సంతాప దినాలు పాటించనున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఖమేనీ మృతి చెందినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన కొద్దిసేపటి తర్వాత ఇరాన్ ఈ మేరకు ధ్రువీకరించింది.

## ట్రంప్ కనుసన్నల్లో ఆపరేషన్.. ఫోటోలు విడుదల చేసిన వైట్ హౌస్

**మన నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :**

ఇరాన్‌పై అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగా హైవేల్యూ టార్గెట్లపై జరిగే దాడులే అమెరికా అధ్యక్షుడి కనుసన్నల్లో జరుగుతాయి. తాజాగా ట్రంప్ పర్యవేక్షణకు సంబంధించిన చిత్రాలను శ్వేతసౌధం విడుదల చేసింది. ఫ్లోరిడాలోని పామ్‌బీచ్‌లోని ట్రంప్ స్వగృహం మార్ ఎ లాగో రిసార్ట్‌లోని ఆయన రివ్యూ చేస్తుండగా తీసిన ఫొటో ఇది. ట్రంప్‌తో పాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఆర్మీ కీలక జనరల్స్ సుసీ విల్లీస్, డాన్ కెయిన్ తదితరులు కూడా అక్కడే ఉన్నారు. మరోవైపు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా వార్ రూమ్‌లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న చిత్రాన్ని



శ్వేతసౌధం పోస్టు చేసింది. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు సౌదీ, ఇజ్రాయెల్ సహా ఇతర గల్ఫ్ నేతలతో కూడా టచ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తోపాటే.. ఇజ్రాయెల్ కూడా 'ఆపరేషన్ రోర్ ఆఫ్ ది లయన్' చేపట్టిన విషయం తెలిసిందే.

## మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...
### తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

- గల్ఫ్ దేశాల్లోని తెలుగువారు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచన
- ఎంబసీల మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పాటించాలని పిలుపు
- బహ్రెయిన్‌లోని తెలుగువారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏపీ స్పీకర్ అయ్యన్న
- అవసరమైతే కేంద్రంతో మాట్లాడి క్షేమంగా రప్పిస్తామని హామీ



గల్ఫ్ దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధ మేఘాలు అలుముకుంటున్న వేళ.. ప్రజల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు.ఇరాన్‌తో పాటు ఇతర గల్ఫ్ దేశాల్లోని పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అక్కడి తెలుగువారు భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే హెచ్చరికలు, భద్రతా సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పౌరులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు రాష్ట్ర యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు అక్కడి ఎంబసీలతో టచ్‌లో ఉండాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు,

మిగతా 2లో...

# సిరికొండలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం





**నిజామాబాద్ రూరల్ సిరికొండ**

**మన నేషనలిస్ట్ వాయిస్**

సిరికొండ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎం.సి.హెచ్ న్యూరో సర్జన్ డా. కె. రమణేశ్వర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి డా. మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల పెద్ద వ్యాధులుగా మారే ప్రమాదం ఉందని, అందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. "ఆరోగ్యమే మహా భాగ్యం ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి" అని ఆయన అన్నారు. శిబిరంలో న్యూరో సర్జన్, ఎండీ ఫిజీషియన్, ఆర్థోపెడిక్ సర్జన్, జనరల్ ఫిజీషియన్, నెఫ్రాలజిస్ట్, పల్మనాలజిస్ట్, జనరల్ సర్జన్, అనస్థీసియా, క్రిటికల్ కేర్ నిపుణులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. ముఖ్యంగా నాడీ సంబంధిత సమస్యలు, ఎముకల వ్యాధులు, గుండె, మూత్రపిండాలు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఉచిత మందుల పంపిణీతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు, ఈసీజీ, 2డీ ఎకో తదితర పరీక్షలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారికి తదుపరి చికిత్సపై సలహాలు కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్ హాజరై వైద్య బృందాన్ని అభినందించారు. సిరికొండ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, మండల ప్రజలు, పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా అవోపా ఆధ్వర్యంలో విహారయాత్ర

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**


కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసో సియేషన్ అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ వైశ్యభవన్ నుండి బస్సులో మొదట కమాన్ పూర్ లోని శ్రీ ఆది వరహా స్వామి ఆలయం, సుద్దుల్ల లోని శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి ఆలయం, మందమర్రి లోని కామాఖ్య ఆలయం లను దర్శించుకొని ఆవోప కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపి తిరిగి కరీంనగర్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అవోపా ఉపాధ్యక్షులు సామ నారాయణ, పీవీ రామక్రిష్ణ, కట్కూరి సుధాకర్,కొత్త ప్రకాశ్, వి రవీందర్, కొండూరి అజయ్ చక్రవర్తి,ఎల్ చంద్రశేఖర్, పబ్బ అరుణ , శ్రీదేవి ప్రొగ్రాం ఇంచార్జి నాగమల్ల మునీందర్, తదితరులు పాల్గొన్నారు.




# అమరవీరుడు దేవయ్య అండగా నిలిచిన బంజారాలు...

## అమర వీరుడు దేవయ్య కుటుంబానికి బంజారా సంఘం అండదండలు ఐక్యతకు నిదర్శనం

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన అమర వీరుడు పులివెందుల దేవయ్య ప్రజల కోసం ఎన్కౌంటర్లో ప్రాణత్యాగం చేశారని బంజారా సిరికొండ మండల అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండే దేవయ్య త్యాగం సమాజానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు.మూడు సంవత్సరాల క్రితం దేవయ్య తల్లి కూడా అనారోగ్యంతో మరణించిన విషయాన్ని రూప్ సింగ్ నాయక్ స్మరించుకుంటూ, కుటుంబం ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితుల్లో దేవయ్య కుమారుడి భవిష్యత్తు కోసం సమాజం మొత్తం బాధ్యత వహించాలని ఆయన పిలుపునిచ్చారు.దేవయ్య కుమారుడి రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, "దేవయ్య కొడుకు ఎప్పుడూ అనాథగా ఉండడుడ మేమంతా అతనికి కుటుంబమే. అతని విద్య, ఉపాధి, భవిష్యత్తు విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటాం" అని హామీ ఇచ్చారు. సమాజం ఐక్యంగా ఉంటే ఏ కుటుంబం ఒంటరిగా మిగలదని ఆయన అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు దేవయ్య సేవలను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రూప్ సింగ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. బంజారా సంఘం ఐక్యత, సహకారం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



# ఈ వ్యక్తి కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి...

తేది 28.02.2026 ఉదయం సుమారు 08:00 గంటల సమయంలో కొలిప్యాక్ గ్రామానికి చెందిన అల్లకొండ ఆదిత్య (వయసు 24 సంవత్సరాలు), తండ్రి పేరు పెద్ద బోజెందర్,
ఆరోగ్యమ్ బాగా లేక గల్ఫ్ నుండి 10 రోజుల క్రింద రిటర్న్ వచ్చి, మందులు తీసుకురావడానికి ఆర్మూర్‌కు తన కేటీఎం బైక్ నం. టీ,ఎస్12 ఈ,యన్ 0641 పైవెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.
ఈ విషయమై తేది 01.03.2026 ఆయన బాబాయ్ అల్లకొండ చిన్న బోజెందర్, కొలిప్యాక్ గ్రామం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.ఆదిత్య గారి గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన పక్షంలో సమీప ప్రజలు పోలీస్ స్టేషన్‌కు లేదా జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తెలుపగలరని జక్రాన్ పల్లి ఎస్సై అన్నారు.



# ఘనంగా ఏబిసి కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు కరీంనగర్ అల్కాపూర్ లోని శ్రద్ధ ఇన్ బాంకెట్ హాల్‌లో ఘనంగా జరిగాయి. చిన్నారుల ఆటపాటలతో, సాంస్కృతిక ప్రదర్శనలు,కరాటే ప్రదర్శనలు, స్కిట్‌లు, ఫ్యాన్సీ డ్రెస్ వాకింగ్ వినోదాత్మక ప్రదర్శనలతో సహా వివిధ రకాల రంగురంగుల కళ సాంస్కృతిక కార్యక్రమాలతో వార్షికోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితులు చిన్న జీయర్ స్వామి శిష్యులతో ,విశిష్ట అతిథుల సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ లుపడిశెట్టి వసంతలక్ష్మి బూమయ్య ,మాసం గణేష్ , వెల్ది సర్పంచ్ పెంచాల కిషన్ రావు (మానకొండూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు), డాక్టర్లు మనీష్ , ఎజ్జగిరి శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మధుకర్, సదా చారి (ఎండి, సుమన్ టీవీ కరీంనగర్), సామాజిక కార్యకర్త రాము దంపేటి ప్రత్యేక విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కరస్పాండెంట్ మనోజ్ కుమార్ వేడుకలో అతిథులందరినీ ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు.






# ఇరాన్‌కు ట్రంప్ డెడ్లీ వార్నింగ్..!

మొదటిపేజీ తరువాయి

### ఆపరేషన్ 'ఎపిక్ ఫ్యూరీ' వివరాలు..

అణు చర్చలు విఫలం కావడం, ఇరాన్ మళ్ళీ అణు కార్యకలాపాలు ప్రారంభించిందన్న ఆరోపణల నేపథ్యంలో అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' చేపట్టాయి. శనివారం జరిగిన ఈ మెరుపు దాడుల్లో ఖమేనీ నివాసమే లక్ష్యంగా క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు మరియు మనవరాలు కూడా మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది. ఖమేనీ మృతదేహానికి సంబంధించిన ఫోటోను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్వయంగా చూసినట్లు సమాచారం.

### గల్ఫ్ దేశాలపై క్షిపణుల వర్షం..

ఖమేనీ మరణించిన కొద్ది గంటల్లోనే ఇరాన్ తన ప్రతీకారాన్ని ప్రారంభించింది. అమెరికా, ఇజ్రాయెల్ మిత్రదేశాలైన దుబాయ్, అబుదాబి, ఖతార్ మరియు బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావ రాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకు పడింది. ఈ దాడులతో గల్ఫ్ ప్రాంత మంతా యుద్ధ భూమిని తలపిస్తోంది. ఒకవైపు ట్రంప్ హెచ్చరికలు, మరోవైపు ఇరాన్ ప్రతీకారేచ్ఛతో ప్రపంచం మూడో ప్రపంచ యుద్ధం ముంగిట ఉన్నట్లు కనిపిస్తోంది.

# మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు...

మొదటిపేజీ తరువాయి

## తెలుగువారికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

బహ్రెయిన్‌లోని తెలుగువారి భద్రతపై ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆరా తీశారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్‌లో ఆందోళన నెలకొంది. అక్కడ సుమారు 50 వేల మంది ఏపీ వాసులు ఉపాధి పొందుతుండగా, వారిలో అయ్యన్న సొంత నియోజకవర్గమైన నర్సీపట్నం వారే అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ క్రమంలో అక్కడి తెలుగువారితో ఫోన్‌లో మాట్లాడిన స్పీకర్.. ధైర్యంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు.ఆపద సమయంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ ద్వారా సాయం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయ్యన్న తెలిపారు. పరిస్థితి విషమిస్తే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో మాట్లాడి.. తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి!!

## మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు!!..

## ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ!!

**మన నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ దగ్గర ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరము మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవులు మాదిగ గార్లు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నా ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త,రాజారాం ప్రకాష్ మాదిగ ప్రజా వాగ్దాయకారుడు, మాట్లాడుతూ మాదిగ అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని తెలిపారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, ఎం డి ఖాదర్ పాష, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు,విశ్వం బాబు, ఎస్సీ ఎస్టీ మానిటర్ విజిలెన్స్ సభ్యులు, జె కురుమూర్తి ఎం ఈ ఎఫ్ నాయకులు, కొమ్ము చెన్నయ్య మాదిగ, కేశవులు మాదిగ, గట్టుస్వామి మాదిగ ఎం ఎస్ పి జిల్లా కో కన్వీనర్, సిరీన్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,గంధం నాగరాజు మాదిగ సామాజిక కార్యకర్త , వంగలి నాగరాజు మాదిగ ,జిటి శ్యామ్ , ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ గద్వాల ఆంజనేయులు , గొర్ల శైలాన్ కుమార్, పెరుమాళ్ళ నాగరాజు మాదిగ,గోపాల్ మాదిగ, నాగన్న మాదిగ, కొమ్ము వెంకటేష్ మాదిగ అడ్వకేట్, రమేష్ ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు , ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు




# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

## మహిధర లగ్జూరియా కాలనీ లో సమస్యల పరిష్కారానికి కృషి

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / మన నేషనలిస్ట్ వాయిస్ :**

నూతన కాలనీలలో దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఆదివారం ముత్తంగి డివిజన్ పోచారం పరిధిలోని మహిధర లగ్జూరియా కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అతి త్వరలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలారి బిక్షపతి, కోడూరి బిక్షపతి, కాలనీ అధ్యక్షులు స్వాతి, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క మరియు యం. ఎల్. ఏ పాయం వెంకటేశ్వర్లు

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01, పినపాక ప్రతినిధి.**

స్థలం: మల్లూరు గ్రామం ములుగు జిల్లా, మంగపేట మండలం, మల్లూరు గ్రామంలోని పవిత్ర శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా పాల్గొనిస్వామివారినిదర్శించుకున్నారు. అర్చనలు నిర్వహించి నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు. భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.





## సింగరేణిలో తండ్రి కొడుకుల ఉద్యోగాల స్ఫూర్తిదాత యూనియన్ కొమరయ్య ఆయన పేరు వింటే తిరుగుబాటు బావుట !!

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01, పినపాక ప్రతినిధి.**

కార్మికులహృదయాలలో ఎదురులేని కార్మిక నేత సుమారు 50 సంవత్సరాల పాటు సింగరేణి కార్మికులను కంటికి రెప్పలాగా కాపాడుకున్న గొప్ప కార్మిక నేత నేటి నాయకులకు ఆయనఆదర్శం నీతికి నిజాయితీకి నాటి బొగ్గు గని కార్మిక నేతల్లో యూనియన్ కొమరయ్య గొప్ప నేతగా కార్మికుల పక్షపాతిగా ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు మరెన్నో జైలు జీవితాలు అన్ని కలగలిపి తెలంగాణ బొగ్గు గని కార్మిక హృదయాలలో గొప్ప నేతగా నిలిచారు సింగరేణిలో డిపెండింగ్ ఎంప్లాయిమెంట్, తండ్రి కొడుకుల ఉద్యోగాన్ని తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యకు కొత్త రూపాన్ని ధార్మికను చేకూర్చిన నాయకుడు యూనియన్ కొమరయ్య తాను తీసుకొచ్చిన తండ్రి కొడుకుల ఉద్యోగం స్థానంలో కాలక్రమేపి కారుణ్య నియామకాలుగా మారి నేడు రెండు సంవత్సరాలుగా కారుణ్య నియామకాలు లేక సింగరేణిలు అవస్థలు పడుతుంటే కొమరయ్య ఆత్మ గోశిస్తుంది, మారు పేర్లు మారక తల్లడిల్లుతున్న సింగరేణి భూమి పుత్రుల గోస గుర్తింపు ప్రాతినిత్య సంఘాలకు పట్టదాయే !!! మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కారుణ్య నియామకాలను చేపట్టాలి...



## సింగరేణి మరియు ఇసుక రవాణా కారణంగా మణుగూరు - బయ్యారం రహదారిపై దుమ్ము, ధూళి పెరిగి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01,పినపాక ప్రతినిధి.**

--ప్రభుత్వ వైఫల్యం, ఇసుక లారీల అడ్డూఅదుపు లేని ప్రయాణాల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా, ప్రభుత్వం మరియు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యం విపరీతమైన ధూళి కారణంగా వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఇది ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి నిర్వహణ మరియు రోడ్ల మరమ్మతులు పట్టించుకోకుండా కేవలం ఇసుక అక్రమ రవాణా మరియు లాభాల మీదనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆయన ఆరోపించారు. ఈ సమస్యపై తక్షణమే చర్యలు చేపట్టాలని, ప్రమాదాల నివారణకు రవాణా నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

### రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు..
### ప్రజా వ్యతిరేక ప్రభుత్వం.
### ఖమ్మంలో గడ్డపార రాజ్యం..
### అర్ధరాత్రి పూట అమానుషంగా పేదల గెంటివేత!
### కోర్టు ఆదేశాలు బేఖాతరు..
### 4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం.
### మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం.

**ఖమ్మం, బ్యూరో**

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1.**

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు.

అనంతరం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పక్కనే జాతీయ రహదారి రావడం వల్ల భూమి విలువ పెరిగిందని, అధికార వర్గాలకు అత్యంత సన్నిహితులైన స్థిరాస్తి వ్యాపారులకు ఆ భూములను కట్టబెట్టేందుకే దాడులు చేశారని విమర్శించారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు. పేదలు తమ రెక్కల కష్టంతో కొనుగోలు చేసుకున్న నిత్యావసర వస్తువులు, బియ్యం బస్తాలు, కాయగూరలు, పప్పు దినుసులు, పిల్లల చదువుల పుస్తకాలు అన్నీ శిథిలాల కింద కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం ఆ వస్తువులను బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మి అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.





## చౌదరి గూడలో ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

### పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 1. మన నేషనలిస్ట్ వాయిస్ .**


శంషాబాద్ మండలంలోని చౌదరిగుడా గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి కళ్యాణ వేడుకల్లో ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా. కొడిగంటి చంద్రారెడ్డి. నీరటి రాజు ముదిరాజ్. పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. చిలుకమర్రి మహేందర్ ముదిరాజ్. దవణాకర్ గౌడ. బిజెపి నాయకులు నాన్న వాళ్ళ. కుమార్ యాదవ్. మేండే కుమార్ యదవ్ , బుర్కుట బాస్కర్ స్థానిక నాయకులు హీరేకార్ శివాజీ. జిల్లా శ్రీనివాస్ ముదిరాజ్. బుద్ధం కృష్ణ యాదవ్. గ్రామస్థులు పాల్గొన్నారు.





## మంత్రి తుమ్మల దార్శనికత ఫలించిన సందర్భం

### ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ
### టన్ను గెలలు ధర 21,546
### 15,024 మంది రైతులకు 2 కోట్ల అదనపు ఆదాయం
### రేవంత్ సర్కార్ కొలువు తీరాక 1,07,400 ఎకరాల్లో 33,500 మంది రైతులు పామాయిల్ సాగు
### ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగుకు 456 కోట్లు కేటాయింపు



**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01**

.మంత్రి తుమ్మల పై హర్షం వ్యక్తం చేస్తున్న ఆయిల్ ఫామ్ రైతులు.నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు బాటలు వేసిన మార్గదర్శి.లక్షలాది రైతుల కుటుంబాల తలరాత మారేలా ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ.పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం

## నూతన వధూవరులను సతి సమేతంగా ఆశీర్వధించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01**

ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా కి చెందిన బానోత్ సత్యనారాయణ & ప్రమీల దంపతుల కుమారుడు పృథ్విరాజ్ & దివ్య ల వివాహ రిసెప్షన్ కే బి అర్ నగర్ లోని వంశీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులు ఇద్దరినీ ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దంపతులు .



# అణు పరీక్షల ధీశాలి వాజ్‌పేయి

## ఖమ్మం సభలో వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు

కులం కంటే గుణమే మిన్న.. విలువల్లేని రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆవేదన

అమ్మను పరభాషలో పిలిస్తే శవంతో సమానం.. మాతృభాష ప్రాధాన్యతపై ఉద్ఘాటన

తక్షణ ఆహారంతో నిరంతర రోగాలు.. పాశ్చాత్య సంస్కృతిపై యువతకు దిశానిర్దేశం

క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం.. తన రాజకీయ ప్రస్థానాన్ని నెమరువేసుకున్న వెంకయ్య నాయుడు.









**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1.**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలవని ఆయన విశ్లేషించారు.

ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాషలోనే మాట్లాడాలని స్పష్టం చేశారు. పరభాషా పదమైన అమ్మను సూచించే ఆంగ్ల పదం వాడితే వస్తుప్రదర్శనశాలలో పెట్టే శవం అని అర్థం వస్తుందని, అమ్మ, నాన్న అని పిలవడంలో ఉన్న కమ్మదనం ఆంగ్ల పదాల్లో ఏమాత్రం లేదని చురకలంటించారు. ఇతర భాషలు నేర్చుకోవద్దు అనడం లేదని, ప్రాధాన్యత మాత్రం కచ్చితంగా ముందు మాతృభాషకే ఇవ్వాలని సూచించారు. మాతృభాష కళ్లు లాంటిదని, పరభాష కళ్లద్దాలు లాంటిదని విశ్లేషించారు. హిందుత్వం అంటే ఒక ఇరుకైన మతం కాదని, ఎవరినీ ద్వేషించని ఒక గొప్ప జీవన విధానం, అత్యంత విశాలమైన సంస్కృతి అని ఆయన వివరించారు. భారతదేశం ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక వాటాను కలిగి ఉండి విశ్వగురువుగా వెలుగొందిందని, మన దేశం సుదీర్ఘ చరిత్రలో ఎప్పుడూ ఇతర దేశాలపై దండెత్తలేదని గుర్తు చేశారు. భారతీయ సనాతన ధర్మం సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటుందని ఉద్ఘాటిం చారు. తాత్కాలిక రుచుల కోసం పాశ్చాత్య ఆహారపు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్తులో నిరంతరం దీర్ఘకాలిక రోగాల బారిన పడక తప్పదని యువతను హెచ్చరించారు. తక్షణమే తయారయ్యే ఆహారం తింటే నిరంతర రోగాలు వస్తాయని, సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. నిత్యం యోగా, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక ధారుడ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా కృత్రిమ మేధస్సుకు మానవ మేధస్సు, భావోద్వేగాలు ఉండవని, దాని పరిమితులు తెలుసుకొని వాడుకోవాలని తెలిపారు. సమాచార సాంకేతికతను మానవళి అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి కాదని స్పష్టం చేశారు. పిల్లలు దూరదర్శిని, చరవాణిలు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తన జీవితం ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ప్రారంభమైందని, చిన్న వయసులో ఆటలు ఆడటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖకు వెళ్ళడం ద్వారా తనలో క్రమశిక్షణ, దేశభక్తి మొలకెత్తాయని ఆయన తన గతాన్ని.నెమరువేసుకున్నారు. వాజ్‌పేయి, అద్వానీ లాంటి గొప్ప నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేశానని తెలిపారు. సాధారణ రాజకీయ కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా, జాతీయ అధ్యక్షుడిగా, అత్యున్నతమైన భారత ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించానంటే దానికి ప్రధాన కారణం కేవలం క్రమశిక్షణ, వ్యవస్థ అందించిన ప్రోత్సాహమే అని వినయంగా తెలియజేశారు. నిరంతరం నేర్చుకునే తపన ఉంటే ఎంతటి ఎత్తైనా ఎదగవచ్చని, యువత కూడా అదే బాటలో నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పత్రికా విలేకరులు కూడా సమాజ హితం కోరే వార్తలు రాయాలని కోరారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్రరావు మాట్లాడుతూ నేటి రాజకీయ వాతావరణంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాజ్‌పేయి మాటలు, ప్రసంగాల స్ఫూర్తితో ఎంతో మంది యువత రాజకీయాల్లోకి, సాహిత్యంలోకి వచ్చారని తెలిపారు. నాడు దూరదర్శన్‌లో వాజ్‌పేయి ప్రసంగాలను ప్రజలు ఎంతో ఆసక్తిగా చూసేవారని గుర్తుచేశారు. ఒక ప్రతిపక్ష నాయకుడిగా, చట్టసభల సభ్యుడిగా, ప్రధానమంత్రిగా ఎలా ఉండాలో వాజ్‌పేయి దేశానికి చూపించారని రామచంద్రరావు కొనియాడారు. తాను శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పుడు సభలో అసభ్య పదజాలం వాడకూడదని, సభా వేదిక వద్దకు వెళ్లకూడదని వెంకయ్య నాయుడు, వి. రామారావు తనకు సూచించారని తెలిపారు. నేటి రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలకు బదులు బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభలలో వస్తువులు పగులగొట్టడం, బట్టలు చించుకోవడం లాంటివి చేస్తున్నారని, తెలంగాణలో ఈ బూతుల సంస్కృతి పోవాలని హితవు పలికారు. వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు కాశ్మీర్ సమస్యపై మాట్లాడేం దుకు ఆయనను ఐక్యరాజ్యసమితికి పంపడం మన దేశ ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనం అని ప్రశంసించారు. వాజ్‌పేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి,లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్,రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వరి నరేందర్

**శంషాబాద్. మార్చ్ 1. మన నేషనలిస్ట్ వాయిస్ .**

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా శంషాబాద్ సర్కిల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరి నరేందర్ ఆయన నివాస గృహంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న కార్తీక్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా చూడాలనేదే తమ ధ్యేయమని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న ఆయన ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ రాజకీయంగా అంచలంచలుగా ఎదగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ప్రజాప్రతినిధిగా ఎదిగి ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించాలని భగవంతుని వేడుకుంటున్నట్లు పరమేశ్వరి నరేందర్ తెలిపారు.



## కార్తీక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శంషాబాద్ బిఆర్ఎస్ నాయకులు


**శంషాబాద్. మార్చ్ 1. మన మన నేషనలిస్ట్ వాయిస్ .**

రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శంషాబాద్ నాయకులు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఆదివారం ఉదయం కార్తీక్ రెడ్డి నివాస గృహానికి వెళ్లి శాలువా పూలమాలలతో ఆయనను ఘనంగా సన్మానించారు. భారీ గజమాలను క్రేన్ సహాయంతో ఆయన మెడలో వేసి సంబరాలు చేసుకున్నారు. కార్తీక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆ పార్టీ నాయకులు కోనమల్ల శ్రీనివాస్. దేవరంపల్లి బుచ్చిరెడ్డి. మంచెర్ల శ్రీనివాస్. కొలను ప్రదీప్ రెడ్డి. దీపా మల్లేష్ .చిన్నగండు రాజేందర్. సల్వేంద్రి వెంకట్ రెడ్డి.గుంటి చేరణ్. తదితరులు ఉన్నారు.



## మూడు రంగుల జెండానే జీవితం రామనాథం సేవలకు గుర్తింపు ఎప్పుడు..?

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01, పినపాక ప్రతినిధి.**



పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, దశాబ్దాలుగా గా కాంగ్రెస్ పార్టీ ఊపిరిగా భావించి, మూడు రంగుల జెండాను నమ్ముకుని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ కోసం కష్టకాలంలో కూడా ముందుండి నడిపించిన పినపాక మండల అధ్యక్షుడు, గొడిశాల రామనాథం, మార్చి ఒకటి 2026న తన జన్మదినాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. పార్టీ పట్ల, పార్టీ శ్రేణుల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, క్రమశిక్షణ సేవా తపన స్థానిక నాయకులు, కార్యకర్తల ప్రశంసలను అందుకుంటుంది. రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని విడిచి పెట్టకుండా సాధారణ కార్యకర్తగా మొదలై మండల అధ్యక్షుడు స్థాయికి ఎదగడం ఆయన పట్టుదలకు నిదర్శనమని కార్యకర్తలు అంటున్నారు. రామనాథం జన్మదినాన్ని పురస్కరించుకొని పినపాకలో కార్యకర్తలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు పార్టీని నమ్ముకున్న రామనాదం ని పార్టీ ప్రభుత్వం గుర్తిస్తుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు...



## ఖైరతాబాద్ ఫ్లేవర్స్ బిర్యాణి సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01**

యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచించారు. ఆదివారం ఖైరతాబాద్ మహాగణపతి సమీపంలోని ఏర్పాటుచేసిన ఫ్లేవర్ బిర్యాణి సెంటర్ ను ఆయన సందర్శంచారు.ఈ సందర్భంగా శివలాల్ యాదవ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంగళారపు మహేష్ యాదవ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించారు.ఫ్లేవర్స్ బిర్యాణి సెంటర్లో బిర్యాణి తో పాలు రకరకాల వంటకాలు రుచికరంగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమములో అశోక్ యాదవ్,నందకిషోర్ యాదవ్,దయాకర్ యాదవ్, గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## ఆందోళనల ఫలితమే మణుగూరు - బయ్యారం వరకు రోడ్డుమరమ్మతులు

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి

**మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్డు వరకు రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని, దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.... సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలను కలుపుకొని నిర్వహించిన ఆందోళనలు,మరియు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరటం ఫలితంగానే రోడ్డు మరమ్మతులు ప్రారంభమయ్యాయని.. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి తెలిపారు. రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ రోడ్డు మరమ్మత్తుల వలన దుమ్ము, ధూళి నుండి ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కలిసి విన్నవించగా వెంటనే స్పందించి ఈ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించి, మరమ్మతులు మొదలు పెట్టించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు..



# వెలుగుమట్ల బాధితుల సేవలో బీఆర్ఎస్

- వరుసగా నాలుగో రోజు భోజనాలు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఔదార్యం

**ఖమ్మం, బ్యూరో, మార్చి 01:మన నేషనలిస్ట్ వాయిస్**

ఖమ్మం నగర శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు వరసగా 4వ రోజు కూడా బీఆర్ఎస్ పార్టీ భోజనాలను సమకూర్చింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం వెలుగుమట్ల బాధితులకు అన్నదానం చేశారు. పునరావస కేంద్రాల్లో తలదాచుకుంటున్న తమకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చి సమయానికి భోజనాలు, మంచినీళ్లు అందిస్తూ అండగా ఉంటున్నారని అభినందిస్తున్నారు. వెలుగుమట్ల బాధితులకు కనీస సదుపాయాలే కాకుండా.. న్యాయపరమైన సహకారాన్ని కూడా అందజేస్తామని టిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా ఉండాలని భరోసా కల్పించారు. తమకు నాలుగు రోజుల నుంచి దగ్గరుండి భోజనాలు, మంచినీళ్లు అందజేస్తూ అండగా ఉంటున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు బాధితులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పిఎ సయ్యద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నేతలు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్, రవన్న యూత్ సభ్యులు నానబాల హరీష్, వరాల గణేష్, సాయి, రాజేష్, జగదీష్, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.





# సిరిసిల్ల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

## సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**మన నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 1**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు,సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# సబ్సిడీ వ్యవసాయ పరికరాల పంపిణీ

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు/మునుగోడు మండలం మార్చి 1**

నల్గొండ జిల్లా మునుగోడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు,చండూరు నాంపల్లి,మర్రిగూడ,గట్టుప్పల్ మండలాలకు చెందిన 98 మంది రైతులకు ఈ సబ్సిడీ వ్యవసాయ పరికరాలు మంజూరయ్యాయి. మంజూరైన వాటిలో బ్యాటరీ స్ప్రేయర్లు,తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు,కల్టివేటర్లు,ఎంబి ప్లవ్,కేజీ వీల్స్,పవర్ గ్రేడర్లు, బ్రష్ కట్టర్లు మొదలగు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు ఉన్నాయి.మంజూరైనా పనిముట్లను రైతులకు స్వయంగా అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ పంపిణీ కార్యక్రమం లో నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్,చండూరు ఆర్డీవో శ్రీదేవి,వ్యవసాయ శాఖ ఏడి వేణుగోపాల్,వివిధ మండలాలకు చెందిన ఏవోలు,వివిధ క్లస్టర్ లకు చెందిన ఏఈవో లు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భూమి పూజ కార్యక్రమం

మేం చిన్ననాడు చదువుకునే రోజుల్లో బడిలో కులాల గురించి తెలియదు

అన్ని కులాల వాళ్లం ఒకే బడిలో చదువుకునేవాళ్లం

మళ్లీ ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో కులాలకు అతీతంగా అందరూ కలిసి చదువుకోవచ్చు

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది

ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు

మునుగోడు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మునుగోడు మండలం మార్చి 1**







నల్గొండ జిల్లా మునుగోడులో ని దుబ్బ కాలువ రోడ్డులో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, చండూరు ఆర్డీవో శ్రీదేవి,టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఎండి గణపతి రెడ్డి తో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 2500 మంది విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం చేసుకోవడం శుభపరిణామం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభమ వుతున్నాయి వీటిలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు చదువుకోబోతున్నారు అని మేము చిన్ననాటి చదువుకునేటప్పుడు కులాల గురించి తెలియదు,అన్ని కులాల,అన్ని మతాలవారు ఒకే ప్రాంగణంలో చదువుకునేవాళ్లం ఇప్పుడు ఇవి కూడా అలాంటి పాఠశాలే,ఈ పాఠశాలలో అన్ని కులాల వారు అన్ని మతాలవారు కలిసిమెలిసి చదువుకోవచ్చు అని,గత ప్రభుత్వం విద్యను గాలికి వదిలేసింది. కొందరికి బర్రెలు ఇచ్చారు, కొందరికి గొర్రెలు ఇచ్చారు,కొందరికి చేప పిల్లలు ఇచ్చారు,కానీ నాణ్యమైన విద్యను అందించలేదు.విద్య వైద్యాన్ని గత ప్రభుత్వం గాలికి వదిలేసింది.

**కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ**

దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ పథకాన్ని తీసుకొచ్చింది.ఈ స్కూళ్లు పూర్తయిన తర్వాత దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపే చూస్తోంది.రాబోయే రెండు సంవత్సరాలలో ఈ స్కూలు నిర్మాణం పూర్తి అవుతుంది. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లబ్ధి పొందాలి.తెలంగాణ రాష్ట్రంలో 76 లక్షల ముప్పై ఐదువేల 115 మంది విద్యార్థిని,విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్నారు. ప్రైవేట్ సెక్టార్ లో 44 లక్షల మంది విద్యార్థులు చదివితే ప్రభుత్వ సెక్టార్లో 24 లక్షల మంది చదువుతున్నారు.విద్య మొత్తం కార్పోరేట్ చేతిలోకి వెళ్ళిపోయింది.కనీసం 50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్స్లో చదివే అవకాశం రావాలి. బడ్జెట్లో 10 నుండి 15% బడ్జెట్ కేటాయిస్తే సాధ్యమవుతుంది.బడ్జెట్లో విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి. మునుగోడు నియోజకవర్గంలో 330 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి.వీటిలో చదివే విద్యార్థుల సంఖ్య 9, 700 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మును గోడులో విద్యావ్యవస్థలో సమూల మైన మార్పులు తీసుకురావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచాం, విద్య విషయంలో రాబోయే రోజుల్లో చాలా చేయాల్సి ఉంది. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదు.నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గం.ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉంది.మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం.

**నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో కోమటిరెడ్డి అడ్డ**

నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్న.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ**

ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి శు భాభినందనలు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజ్ గోపాల్ రెడ్డి తనవంతు ప్రయత్నం చేస్తున్నారు అనిభవిష్యత్తులో పేద విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందించే ప్రయత్నం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు ఉన్నాయి.విద్యా,వైద్యంపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.విద్యా,వైద్యాన్ని కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చాయి ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా అని సత్యం మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నది, నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల రావడం శుభ పరిణామం అని ఎమ్మెల్సీ మాట్లాడడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్చలంటూనే నమ్మకద్రోహంతో ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండించండి

**మన నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు మండలం శ్రీజ మార్చి 01**

ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ దాడులను సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.ఆదివారం ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న హంతక దాడులను ఖండిస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరులో నల్లజండాలతో నిరసన తెలుపుతూ అమెరికా,ఇజ్రాయిల్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,ఒక ప్రక్క చర్చలంటూనే నమ్మక ద్రోహానికి పాల్పడుతూ ఇరాన్,మధ్యప్రాచ్యంలో అగ్నిగుండంగా మార్చుతూ ప్రజలపై,స్కూల్ పిల్లలను టార్గెట్ చేస్తూ హంతక దాడులకు పాల్పడటం అమానవీయ చర్య అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికే మూడో ప్రపంచ దేశాల అంతర్గత విషయాలలో జోక్యం చేసుకుంటూ ప్రపంచ దేశాల ప్రజలకు తీరని అన్యాయానికి పాల్పడుతుందని,వెనుజూ వెలలో ఆదేశాధ్యక్షున్ని,అతని భార్యను కిడ్నాఫ్ చేయడం,పాలస్తీనా పై ఇజ్రాయిల్ ద్వారా ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తూ ప్రజలను ఊచకోతకోస్తూ రక్తం మరిగిన పులిలా గాండ్రించడం ను ప్రపంచ దేశాలు,ప్రజలు తీవ్ర ప్రమాదంగా చూడాలని,అమెరికా సామ్రాజ్యవాదం ఆయా దేశాలపై సాగిస్తున్న హంతక దాడులకు వ్యతిరేకంగా పోరాడిలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ ఓ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత,మందనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ,పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ సుగుణ, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్,మాలోత్ మోతీలాల్,తమ్మడి మాధవి,గడ్డం పద్మ,ఇక్కిరి మాధవి,కొమ్మిడి లత,తమ్మడి రమేష్,కుర్రి మార్కండేయ,గడ్డం సత్తి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం

## ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయుకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ

**మన నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 01, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, ఎస్సీ కాలనీలో ఆదివారం మాదిగల అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు... ఈ సందర్బంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయుకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ మాట్లాడుతూ...మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు... కన్నీటి నివాళులు..అర్పించారు.త్యాగాలు లేకుండా ఏ పోరాటం గమ్యాన్ని ముద్దాడలేదు.. పోరాటాలు లేకుండా విజయం ఏనాడు దరి చేరలేదు...జాతి మీద చీకట్లు కమ్ముకున్నప్పుడు దండోరా అనే ఒక వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది అది తరతరాల జాతిని చీకటి పారదోలుతూ జాతికి వెలుగులు తీసుకొచ్చింది. ఈ వెలుగులు సాధించడం కోసం నడిచిన పోరుబాటలో అనేకమంది బిడ్డలు అసువులు బాసారు .నాడు వారి అమరత్వం సాక్షిగా వర్గీకరణను సాధిస్తామని ప్రమాణం చేశాం.. నేడు ఆ ప్రమాణం సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించి అమరుల ఆశయాలను నెరవేర్చాం .ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ మాదిగ అమరులను మది నిండా తలచుకొని ఘనమైన నివాళులు అర్పిద్దాం. వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటి చెప్పుదాం .జోహార్లు మాదిగ అమరవీరులకు..!జోహార్లు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన దండోరా ముద్దుబిడ్డలకు..అన్నారు..ఈ కార్యక్రమంలో చుంచు రామ మూర్తి, గద్దల రామకృష్ణ, మిరియాల బాలకృష్ణ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# శంకరయ్య ను పరామర్శించిన కొండబాల కరుణాకర్

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01**



ఆదివారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన దిరిశాల శంకరయ్య అనారోగ్యం తో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో చేరారు వారిని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ మల్లెంపాటి లహరిన్ తదితరులు వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

# బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు ఆర్ఎస్ఎస్ ప్రస్థానం

## ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జీ

**కరీంనగర్ మన నేషనలిస్ట్ వాయిస్**

బిందువుగా మొదలై సింధువుగా మారినట్టు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రస్థానం కొనసాగించి, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వాద స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించిందని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకారిణి పాక మురళి జి తెలిపారు. ఆదివారం రోజున ఆర్ఎస్ఎస్ తిమ్మాపూర్ ఖండ శాఖల సాంఘిక్ కార్యక్రమం నుస్తులాపూర్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయత భావనలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలిరాం హేడ్గేవార్ కొందరు యువకులతో కలిసి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ ను ప్రారంభించారన్నారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం """డాక్టర్ జీ"గా ప్రసిద్ధి పొందిన హెడ్గే వార్ ఎంచుకున్న ఆశయమన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశ హితం కోసమే పనిచేసిందన్నారు. స్వాతంత్రానంతరం ఆర్ఎస్ఎస్ మూడు సార్లు నిషేధానికి గురైందని , మహాత్మా గాంధీ హత్య అనంతరం, ఎమర్జెన్సీ కాలంలో, బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం నిషేధానికి గురైన సంస్థ శక్తి మంతమైందే తప్ప వెనుకంజ వేయలేదన్నారు. లక్షల శాఖలు నిర్వహిస్తూ తన భావజాలాన్ని దేశంలో మారుమూల ప్రాంతాల వరకు వ్యాపింప చేసుకుంటూ ముందు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్ ఖండ, ఉపఖండ స్వయం సేవకులు సాంఘిక్ కార్యక్రమంలో పాల్గొని వ్యాయామం, క్రీడలు నిర్వహించారు. తెలంగాణ ప్రాంత సమరసాత సహ కార్యకారిణి పుల్లూరి రామారావు, జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్ జీ, ఖండ కార్యవాహ, ఆవుల కుమార్ జి ,ధరిపెల్లి నరసింగరావు, కోయడ రవిచంద్ర,గగుల అజయ్, రాపర్తి శ్రీనివాస్ లతో పాటు తిమ్మాపూర్ స్వయం సేవకులు పాల్గొన్నారు.





# ఇస్నాపూర్‌లో నరేష్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఘనంగా ప్రారంభం

**ముఖ్యఅతిథిగా: పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీశైలం**

**పటాన్చెరు / మన నేషనలిస్ట్ వాయిస్ :**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నరేష్ నూతనంగా ప్రారంభించిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఆదివారం ఘనంగా ఉద్ఘాటన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాన్చెరు బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం శ్రీశైలం, 18వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర హాజరయ్యారు. వారు కలిసి రిబ్బన్ కత్తిరించి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం శ్రీశైలం , నరేష్ గారి కొత్త వ్యాపారం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. "ఇలాంటి కొత్త వ్యాపారాలు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. నాగరికులకు మంచి సేవలు అందించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. అలాగే కౌన్సిలర్ రాఘవేంద్ర కూడా యువకులు వ్యాపారాలు చేపట్టడం స్వాగతం అని, ప్రభుత్వ స్కీముల ద్వారా సహాయం అందుకోవాలని సూచించారు. స్థానికులు, రాజకీయ నాయకులు భారీ సంఖ్యలో హాజరై, ప్రారంభోత్సవాన్ని ఆహ్లాదంగా జరిపారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో వివిధ రకాల ఫాస్ట్‌ఫుడ్ వంటకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ దుకాణం ఇస్నాపూర్ ప్రాంతంలో కొత్త ఆకర్షణగా మారనుందని స్థానికులు ఆశిస్తున్నారు.





# ఘనాపూర్ లో శ్రీ బ్రహ్మారాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న : బిఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,**

**పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి,**

**పటాన్‌చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్.**

**పటాన్ చెరు/ మన నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఘనాపూర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బ్రహ్మారాంబ మల్లికార్జున స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ మాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ , పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మండల ఇంచార్జ్ మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి,మోట శ్రీకాంత్ యాదవ్, ఘనాపూర్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశీ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కృష్ణ కాంత్, రాఘవేంద్ర గౌడ్, దేవరాజ్ గౌడ్ మరియు ఇతర నాయకులు, గ్రామ పెద్దలు తరుతరులు పాల్గొన్నారు.




# ఘనంగా శేష వాహన మహోత్సవం

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**


ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం నాడు వేణుగోపాల స్వామి వారి శేష వాహన మహోత్సవం ఘనంగా జరిగిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, ప్రాత: కాలార్చన , నిత్య హోమం తదితర విశేష పూజలు మరియు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. సాయంత్రం గ0 5--30 నిమిషములకు శ్రీ స్వామి వారు శేష వాహన రూ డు లై తిరువీధులు వేంచేశారు. గ్రామంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద శ్రీ వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామ అమ్మవార్ల ఎదురు కోల ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమతి కావూరి శశిరేఖ, ధర్మకర్తల మండలి సభ్యులు కే కొండలరావు, జి వెంకటరమణ, మోదుగ సుహాసిని, ఆలయ ఉప ప్రధాన అర్చకులు టి గోపాలచార్యులు, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజశేఖర్, పామర్తి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.




# వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేను ఆహ్వానించిన నెమలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేం చేసియున్న పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు-28--2---2026 తేదీ నుండి 5--3--2026 తేదీ వరకు జరుగ నున్నందున స్వామివారి కల్యాణ మహోత్సవానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్ ను నెమలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాజశేఖర్ ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.



# ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్

## తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 01**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు కు చెందిన కొలుగూరి వెంకటేశ్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని మొదటి వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని,తక్షణ సహాయంగా 15000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట చరణ్, మొగుదాల రవి,ప్రవీణ్, బిందు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# హాజరు నమోదులో 10 నిమిషాల గ్రేస్ పిరియడ్ కొనసాగించాలి

**గంపలగూడెం, మన నేషనలిస్ట్ వాయిస్**

ఉపాధ్యాయుల హాజరు నమోదులో ఉదయం 9గంటల నుండి 9 గంటల పది నిమిషాల వరకు గ్రేస్ పీరియడ్ కొనసాగించాలని, దీనివల్ల విద్యార్థులకు ఎ లాంటి నష్టం జరగదని డెమొక్రటిక్ పి ఆర్ టి యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీను ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం నాడు గంపలగూడెం మండలం ఊటుకూరులో జరిగిన డి పి ఆర్ టి యు ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ చాలా ప్రదేశాలలో నెట్ సౌకర్యం లేకపోవడం వలన, ఇతర సాంకేతిక కారణాలవల్ల హాజరు సకాలంలో నమోదు కావడం లేదని అలాగే ప్రయాణ వాహనాల లో జరిగే జాప్యం వల్ల, ప్రయాణ ఒత్తిడి వల్ల, కొంత సమయం ఆలస్యం కావచ్చునని అన్నారు 10 తరగతి పబ్లిక్ పరీక్షల డ్యూటీల కేటాయింపుల లో సీనియర్లకు తగు న్యాయం జరగాలని,, అవసరమైన చోట మార్పులు చేసే విధంగా విద్య శాఖ అధికారులకు అధికారాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఎస్ హెచ్ ఎం ల సీనియార్టీని సంబంధిత సబ్జెక్ట్ టీచర్ల సీనియారిటీలో కలిపి కొనసాగింపు చేయాలని, వారిని వేరే క్యాడర్ గా పరిగణించరాదని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట సుందర్రావు, మండల శాఖ అధ్యక్షులు ఎన్ నరసింహారావు, సీనియర్ నాయకులు కె రాంబాబు, ఎస్ దయాకర్, డాక్టర్ జి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తిలో యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

**- హైదరాబాద్ చౌరస్తాలో రోడ్డుపై ధర్నా ,**

**- నిరసన,.. విరమింపజేసిన.. సిఐ నాగార్జున**

**కల్వకుర్తి మార్చి01, మన నేషనలిస్ట్ వాయిస్**

యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు యాప్ లో బుకింగ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చివరస్తాలో రోడ్డుపై ఆదివారం బైఠాయించారు. సకాలంలో యూరియా దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. పంటకాలం దాటిపోతుందని యూరియా అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. యాప్ లో ఆన్ లైన్ లో కాకుండా పాత పద్ధతిలోనే అడిగిన ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. సుమారు గంటకు పైగా రైతులు రోడ్డుపై కూర్చోవడంతో వాహనాలు నిలిచిపోయాయి, సిఐ నాగార్జున అక్కడికి చేరుకొని రైతులను సముదాయించి ధర్నా ను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది



మన నేషనలిస్ట్ వాయిస్
RNI : TGTEL/25/A4284
తెలుగు దిన పత్రిక



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మాడుగులపల్లి, మార్చి 01 మన నేషనలిస్ట్ వాయిస్**

మండలంలోని చర్లగూడెం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు గద్దం మారయ్య, సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ మీసాల రమేష్ మరియు దాతల సహకారంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం కలగడం తనకు గొప్ప గౌరవమని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని, సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, సామాజికవేత్త అంబేద్కర్ వాది డాక్టర్ జాడీ రాజు, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, సర్పంచ్ కొండేటి జలంధర్, ఆదిమళ్ళ జానకిరాములు, కొండ్ర మహేష్, సాలయ్య, కట్ట సాలయ్య, బొప్పాని మధు, అశోక్, రవి, మీసాల రాంబాబు, 4వ వార్డ్ మెంబర్ బొంత రాము, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# చర్ల మండలం కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో సర్పంచులకు సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 01.**

భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ ని, ఉపసర్పంచ్ రత్నం కవిత ని, మండల నాయకులు రత్నం రమాకాంత్ ని మరియు వార్డు సభ్యులను సన్మానించి, కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ , స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ భద్రాద్రి కొత్తగూడెం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చీంతిరల రవికుమార్ మండల నాయకులు



# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## కొప్పునూరు హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహ అధికారి రవీందర్ రెడ్డి ఎస్సీ,ఏ, బి, సి, డి, వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్బంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు, అని కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తి మహానీయుడు, దార్శకుడు, పోరాటయోధుడు, మడమ తిప్పని వ్యక్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం అని సందర్భంగా అన్నారు. మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. మందకృష్ణ మాదిగ ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి" అని రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తగరం ఉగ్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, తగరం ఆటో కుర్మయ్య, వడ్డేమాన్ రామకృష్ణ మాట్లాడుతూ సేవాభావానికి నిలువెత్తు నిదర్శనం కుల, మత భేదాలు లేకుండా అందరితో కలిసిపోయే మనస్తత్వంతో పనిచేస్తూ, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి కొప్పునూర్ లో పనిచేయడం తమకు గర్వకారణమని స్థానికులు తెలిపారు. మరో నాలుగు నెలల్లో ఆయన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఒకవైపు బాధగా ఉన్నప్పటికీ, వార్డెన్ రవీందర్ రెడ్డి ఆశీస్సులు ఎప్పటికీ మాకు మార్గదర్శకంగా ఉంటాయి అని కొప్పునూర్ దళిత ప్రజానీకం ఆకాంక్షించారు.

# శ్రీ రాగా స్కూల్ 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు

## - కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ కవితలను అభినందించిన

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 01.**

స్థానిక కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేదరబస్తిలో గల శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్‌లో 21వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా 53వ డివిజన్ కార్పొరేటర్ బండి నరసింహ రావు, 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి, 30వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడెల్లి దుర్గా (బ్యాండ్ దుర్గ), మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముదురకోళ్ల కిషోర్, మాజీ కౌన్సిలర్ చారి, మేరెల్ల రమేష్, టి. రాజశేఖర్ (వైస్ ప్రిన్సిపాల్, ఎక్సలెంట్ స్కూల్ మణుగూరు) పాల్గొన్నారు. ప్లే స్కూల్ చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్సులు, యూకేజీ విద్యార్థుల అన్యువల్ రిపోర్ట్ స్పీచ్, "సేవ్ వాటర్" మైమ్, 8వ తరగతి విద్యార్థుల శివతాండవం, యమలీల" హాస్యనాటిక ప్రత్యేక ఆకర్షణగా





నిలిచాయి. 2025 విద్యా సంవత్సర టాపర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ కవిత అతిథులను శాలువాలు, పూల బొకేలతో సన్మానించారు. ఎమ్మెల్యే శ్రీ రాగా స్కూల్ అభివృద్ధిని ప్రశంసిస్తూ యాజమాన్యం, స్టాఫ్‌ను అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ రాగా స్టాఫ్ సర్వేశ్వర ా వ ు , ా ం బ ా బ ు , ా జ్ కుమార్,అనుష,కవిత,రేష్మా,భువన,శ్రావణి ,అన్నపూర్ణ,అనుష,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# మధుర బస్తీలో ఘనంగా ఇఫ్తార్ విందు

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

## కొత్తగూడెం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## ఎమ్మెల్యే కూనంనేని

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 01.**

కొత్తగూడెం కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో ఆదివారం సాయంత్రం జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి నిలువుటద్దాలని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జమైత్ ఇస్లామీ హింద్ నాయకులు, మైనార్టీ సంఘాల ప్రతినిధులు జహంగీర్, నయీం ఖురేషి, అబిద్ హుస్సేన్, దస్తగిరి, తాజుద్దీన్‘లతో పాటు ప్రముఖ నాయకులు ఎర్ర లింగేశ్వర్, మద్దెల శివకుమార్, జర్పుల ఉపేందర్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.



# చిన్నంబావి మండలంలోని బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు


## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

## రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని అభిలాష్ రావు

## బీజేపీ పార్టీ నుంచి 30 మంది నాయకులు గులాబీ గూటికి

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు కొప్పునూర్ గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ పార్టీకి చెందిన కొప్పునూర్ గ్రామ నాయకులు ఉగ్ర నరసింహతో పాటు 30 మంది బిజెపి పార్టీ కార్యకర్తలు, అలాగే వెల్లటూరు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమం కోల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకుడు అభిలాష్ రావు సమక్షంలో పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. బిజెపి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. యువతకు పెద్దపీట వేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు రంగినేని అభిలాష్ రావు మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ మాట్లాడుతూ రాబోయే రోజులో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు వస్తాయని, కేసీఆర్ మరియు కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలకు లోబడి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తాలూకా నాయకులు మరియు మండల నాయకులు సమన్వయంతో వారి యొక్క ఆలోచన విధానాలను పరిగణంలోకి తీసుకొని కొల్లాపూర్ నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరియు రంగినేని అభిలాషరావు ఆదేశాలకు అనుగుణంగా మండల నాయకుల పరిధిలో క్రమశిక్షణ తో బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ధ్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక చేయూత

**కల్వకుర్తి మార్చి 01 మన నేషనలిస్ట్ వాయిస్**

ఊర్కొండ, మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన సాటు నారయ్య పెద్ద కుమారుడు సాటు శ్రీనివాసు యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000/-వేలు అందజేశారు అదేవిధంగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి 2000/-వేలు మొత్తం 7000/-వేల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు పాయిళ్ళ గోపాల్, నాయకులు రమేష్ గౌడ్ వార్డు మెంబర్స్ ప్రభాకర్,రాఘవేందర్, నిరంజన్, ఏ.లక్ష్మయ్య,రఘు మారెడ్డి జైపాల్ రెడ్డి,యాదయ్య గౌడ్,గిరి,కాశయ్య, శేఖర్ రెడ్డి, అనిల్,భరత్, ప్రవీణ్ పాల్గొన్నారు



# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**నెక్కొండ 01 మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

మండలంలోని కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు తో స్థానిక ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన పాముల రాజేష్ తండ్రి కృష్ణమూర్తి అనే వ్యక్తి ఇదే వెంకటాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ సర్పంచ్ మరియు సర్పంచ్ యొక్క భార్య ను కులం పేరుతో దూషించి అసభ్యకరముగా, నానా బూతులు తిట్టడంతో అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఘన నివాళులు

## చారకొండ బాబు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు

## జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్జీవో

**చిన్నంబావి మండలం**

**మన నేషనలిస్ట్ వాయిస్**

ఏబిసిడి వర్గీకరణ కొరకు ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలు పెట్టి పూల మాలలు సమర్పించిన నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు. ఈ సందర్భంగా చారకొండ బాబు మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమాన్ని మొదట్లో పద్మశ్రీ మందకృష్ణ నాయకత్వంలో కేవలం 20మంది యువకులు ప్రారంభించిన ఈ ఉద్యమం, అనతి కాలంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యాపించింది. మాదిగల సామాజిక న్యాయానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా అన్ని రాజకీయపార్టీలు మద్దతుగా నిలిచాయి. జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ ఆధారంగా ఎస్సీలలో మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు వెనుకబడి ఉన్నారని వారికి విద్యా ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదని ప్రభుత్వం గుర్తించింది. మాదిగల పోరాటాలు ఆమరణ నిరహార దీక్షల ఫలితంగా 2000 సంవత్సరంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీ, లుగా వర్గీకరిస్తూ చట్టం జరిగింది. ఇది నాలుగేళ్లపాటు అమల్లో ఉంది. అయితే వర్గీకరణ అనేది దళితుల్లో ఐక్యత దెబ్బతీస్తోందని ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరు సుప్రీం కోర్టు కెళ్లారు. దీంతో కేవలం రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా షెడ్యూల్డు కులాల వర్గీకరణ కుదరదని దీనికి పార్లమెంటు ఆమోదం తప్పనిసరని స్పష్టం చేస్తూ అప్పటి దాకా నాలుగేళ్లపాటు అమల్లో ఉన్న ఏ,బీ,సీ,డీల వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు, దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఉత్తర భారత దేశంలోని మహారాష్ట్ర ఒడిశా, చతిస్గడ్, రాష్ట్రాలలో షెడ్యూల్ కులంగా మాదిగలను గుర్తించబడినది. ఉత్తర భారత దేశంలో మాదిగలను సంబర్ అని పిలుస్తారు. షెడ్యూల్ కులాల జాబితాలో 32వ కులం తెలంగాణలో జాబితాలలో 31వ కులం మాదిగగా ఈ కులస్తులు ఉండేది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మన్యం శ్రీ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటంలో తన వెన్నంట ఉండి ఏ,బి,సి,డి వర్గీకరణ కొరకు ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జోహార్లు, 2024 సంవత్సరంలో ఏ,బి,సి,డి వర్గీకరణ సాధించడంలో మాదిగ జాతి వారసులు లబ్ధి పొందిన ఉద్యోగాలు 25 వేల ఉద్యోగాలు రావడం జరిగింది. ఆ తరువాత మళ్లీ సోదరులు సుప్రీం కోర్టుకు వెళ్లి ఎస్సి అడ్డుపడి ఎస్సి వర్గీకరణను కొట్టివేయించడం జరిగింది. మాదిగ జాతి వారసులకు మళ్లీ మొదటికి వచ్చింది. ఈ సమస్యని మన్యం శ్రీ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మాదిగలను, ఉప కులాలను ఏకం చేసి హైదరాబాద్ ఫేరేడు జింకన్న గ్రౌండ్లో లక్షలాది మంది బహిరంగ సభ ఏర్పాటు చేసి ఆ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని ఆహ్వానించడం జరిగింది. ఆ తరుణంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల జనాభాను చూసి మాదిగలకు నిజంగా అన్యాయం జరుగుతుందని భావించి. ఏ,బి,సి,డి వర్గీకరణ వీళ్ళకు అవసరమని మళ్లీ ఏ,బి,సి,డి వర్గీకరణను అమలు చేసింది. భారతీయ జనతా పార్టీ రథసారథి మహారథుడు ప్రధానమంత్రి



నరేంద్ర మోడీ అధ్వారంలో ఏ,బి,సి,డి వర్గీకరణ సాధించాం. ఈ దళిత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మన్యం శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వరంలో ఏ,బి,సి,డి వర్గీకరణను సాధించుకున్నామని మరొకసారి ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నాం అని సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా వారి కి ఇవే మా ఘన నివాళులు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## చారకొండ బాబు నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు

## జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్జీవో

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలో విలేకరుల సమావేశంలో చారకొండ బాబు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్జీవో, మాట్లాడుతూ ఎస్సీ, ఏ, బి, సి, డి, వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్బంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చారకొండ బాబు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు, అని కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువ లేనివని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తి మహనీయుడు, దార్శకుడు, పోరాటయోధుడు, మడమ తిప్పని వ్యక్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం అని సందర్భంగా అన్నారు. మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ప్రత్యేకంగా హృదయపూర్వకంగా కొనియాడారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి" అని చారకొండ బాబు ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పోరాటం లో భాగంగా మాదిగ బిడ్డలు అమరులైన వారికి అమరవీరులు సంస్మరణ దినోత్సవ వారికి ఇవే నివాళులు అర్పించారు.

# మన్యంలో మంచి వైద్యం గిరిజనులకు కొండంత అండ

**రూ. 10.70 కోట్లతో చర్ల (సి హెచ్ సి) అప్‌గ్రేడేషన్. 30 పడకల ఆసుపత్రికి మంత్రి పొంగులేటి భూమిపూజ**

**గిరిజన బిడ్డల ఆరోగ్యంపై రాజీ పడం**

**సిబ్బంది సమస్యలు తీర్చి.సేవలు మెరుగుపరుస్తాం మంత్రి భరోసా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 01.**

చర్ల గిరిజన పల్లెలకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ( సి హెచ్ సి ) రూ. 10.70 కోట్ల భారీ వ్యయంతో 30 పడకల అత్యాధునిక ఆసుపత్రిగా తీర్చిదిద్దే పనులకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా చర్ల హెల్త్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. మన రాష్ట్రంలో వైద్య సేవలకు మంచి పేరుంది. వైద్య ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే కలెక్టర్ ద్వారా నా దృష్టికి తీసుకురండి, వాటిని పరిష్కరించి గిరిజనులకు మరింత మెరుగైన సేవలు అందేలా చూస్తాం



# అన్న అంటే నేను ఉన్న అనే మంచి మనసున్న మహారాజు తూము చౌదరి అన్న పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీదేవి పల్లి మండలంలో పండగ వాతావరణం నెలకొంది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 01.**

లక్ష్మీదేవి పల్లి మండలంలో గౌరవనీయులు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖా మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి.శ్రీనన్న ప్రధాన అనుచరుడు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామిరెడ్డి ఆత్మీయుడుసాధారణ సభ్యులను నిఖార్సైన నాయకులుగా ప్రజాప్రతినిధులుగా మలిచే శిల్పిఅన్నివేళలా ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అర్హులకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తూనిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే అలుపెరగని శ్రామికుడు శ్రీ తూము.చౌదరి పుట్టినరోజు శుభసందర్భాన్ని పురస్కరించుకొని పాక్స్ ఉపాధ్యక్షులు కూచిపూడి.జగన్, వడ్డెం.సతీష్ గార్ల ఆద్వర్యంలో లక్ష్మిదేవిపల్లి మండల క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పిల్లలకు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెశీ.శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ . గౌస్ పాషా, సర్పంచ్ లు తాటి.అనిత, అజ్మీరా.లైలా, లావుడ్య.పూర్ణ, వంకుడొాత్.హతిరం, తాటి. బాలకృష్ణ, వజ్జ.భాస్కర్, కుంజ.హైమవతి, బాణోత్.జానీ, బోడ.సంతు, నూనవత్.సేవ, బండ.వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ లు ఉబ్బని.రాజు, యసరపు.నరసింహ,మాచర్ల.శ్రీను, దేవేందర్, ఈశ్వర్, ముద్దంగుల.శేఖర్, తాళ్ళ.శ్రీను, ముత్తబోయిన.నగేష్, మతిన్, నారబోయిన.నరేష్, రమేష్, రవి, కంపెల్లి.వీరయ్య, పడిగా.వెంకటేశ్వర్లు, రావు.మధు, మండల ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో స్టేట్ ఫస్ట్ ప్రైజ్ సాధించిన కిష్టాపూర్ విద్యార్థికి అభినందనల వెల్లువ

**జన్నారం 1మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

ఇటీవల నిర్వహించిన ఫిజికల్ సైన్స్ రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఏ.అనన్య మొదటి ర్యాంకు సాధించి పాఠశాలకు మరొకసారి రాష్ట్రస్థాయిలో చక్కటి గుర్తింపు తెచ్చిందని విద్యార్థి ఎ. అనన్య తో పాటు గైడ్ టీచర్ కొట్టే రాజన్న ను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ శుక్రవారం హైదరాబాదు నందు విద్యార్థికి, గైడ్ టీచర్ కు మెమొంటో తో పాటు సర్టిఫికెట్ ప్రైజ్ మనీగా రూ×× 3వేల రూపాయలను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు. నిన్న పాఠశాలలో జరిగిన జాతీయస్థాయి సైన్స్ దినోత్సవం నందు జన్నారం ఫారెస్ట్ డివిజన్ అధికారి రామ్ మోహన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థితో పాటు విద్యార్థి యొక్క తల్లిదండ్రులను పాఠశాలలో సన్మానించారు. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య , గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి మంగ పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి దాముక కమలాకర్, ఎ.గోవర్ధన చారి, .బుచ్చి లింగయ్య ప్రకాష్,నగేష్, మణెమ్మ,జ్యోతిశీల, అశోక్, నరహరి శర్మ, కాంతయ్య, శ్రీనివాస్, వాసు, రజిత రాణి, సుస్మిత, అజీమ్. స్వప్న మరియు గ్రామస్తులు అభినందించారు.



# బయ్యారంలో మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ప్రారంభం

**బయ్యారం,మన నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 1.**

బయ్యారం మండల కేంద్రంలోని డిసీసీబి బ్యాంక్ పక్కన కొత్తగా మెడ్ ప్లస్ మెడికల్ షాపును బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్,జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణతో కలిసి బయ్యారం ఎస్ఐ తిరుపతి మెడ్ ప్లస్ మెడికల్ షాపును ఆదివారం ప్రారంభించారు.అనంతరం జగ్గుతండ గ్రామ పంచాయతీలో నిహ కన్వెన్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఉప సర్పంచ్ ఏనుగుల ఉమా,జగ్గు తండా ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు వట్టం సావిత్రి,ఈసశీ పావని,నాయిని శ్రీనివాస్ రెడ్డి,జులకంటి సీతారాంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శిపెద్దినేని వెంకటేశ్వరరావు,పుట్టగుంట సత్తిబాబు,తునికి పాటి నాగేంద్ర చారి, ఎలాగోటి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ

## పెళ్లిరోజు సందర్భంగా దుస్తుల పంపిణీకి శ్రీకారం

**మన నేషనలిస్ట్ వాయిస్ రాయికల్ మార్చి 1**

రాయికల్ పట్టణానికి చెందిన ఎనగందుల రవి - సంధ్య పెళ్లి రోజు సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేద చిన్నారులకు దుస్తువుల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీనివాస్, నరేష్,లింగం గౌడ్, శ్రీనివాస్, క్రాంతి, వెంకటి ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# నిహ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం పాల్గొన్న సొసైటీ మాజీ చైర్మన్

**బయ్యారం మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీలో చల్లా లక్ష్మీనారాయణ నూతనంగా నిర్మించిన నిహా ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పాల్గొని వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారం మండల ప్రజలకు తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నిహ ఏసీ ఫంక్షన్ హాల్ అందరికి అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటిసి తమ్మిశెట్టి కుమారి,మాజీ సర్పంచ్ బోడ రమేష్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,సిపిఎం నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు,చంటి,జగ్గు తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు,కొమర శ్రీను, గుట్టయ్య,ఉపేందర్,రవి,వెంకట్రావు, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



# బయ్యా నవీన్ కు ఎమ్మెల్యే సన్మానం

**బయ్యారం మన నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 1.**

బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బయ్యా నవీన్ ఇడోనేషియా దేశం బాలిలో జరిగిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో భారత దేశం తరపున పాల్గొని బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు బయ్యా నవీన్ సాధించిన బంగారు పతకాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య నవీన్ మెడలో వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బయ్య నవీన్ సాదించిన విజయం దేశంలోనీ క్రీడాకారులకు, యువతకు ఆదర్శమని అన్నారు. కష్టపడి సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని నవీవ్ నిరూపించారని ప్రశంసించారు. నియోజకవర్గంలో యువ క్రీడాకారులు బయ్య నవీన్ ను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. ఎమ్మెల్యే వెంట సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ చైర్మన్ రాంబాబు,ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ కార్మికులు యుద్ధ సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**జన్నారం ఒక్కటి మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

గల్ఫ్ లోజరుగుతున్నటువంటి తెలంగాణ గల్ఫ్ కార్మికులు జాగ్రత్తలు పాటించాలని గల్ఫ్ సంక్షేమ సమితి జన్నారం మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి దుమల్ల ఎల్లయ్య లు కోరారు. శనివారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...గల్ఫ్ దేశాల్లో ఉన్నటువంటి గల్ఫ్ కార్మికులందరికీ అక్కడున్నటువంటి వారందరూ పలు జాగ్రత్తలు పాటించాలని గల్ఫ్ లో ఉన్నటువంటి రూల్స్ కు అనుకూలంగా మెదులుకోవాలని,గల్ఫ్ దేశాల్లో ఉన్నటువంటి కొన్ని కఠినమైన రూల్స్ ఉంటాయి అక్కడ జరుగుతున్నటువంటి వీడియోలు గాని ఇతరత్రా దేశానికి సంబంధించిన విషయాలు సోషల్ మీడియా వేదికగా పంపించినప్పుడు కొన్నిసార్లు అక్కడ దేశాలు వాటిని పరిగణలోకి తీసుకొని కఠిన చర్యలు తీసుకో నున్నారు కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని అక్కడ ఒకవేళ యుద్ధ వాతావరణం ఉన్నట్టయితే గవర్నమెంట్ ప్రకటించినటువంటి హెల్ప్ లైన్ సెంటర్ నెంబర్లకు కాల్ చేసి అక్కడి పరిస్థితులను వివరిస్తూ మన తెలుగు వాళ్ళందరూ జాగ్రత్తగా ఉండాలని వారు వారి కుటుంబాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఫోన్లో సంప్రదింపులు జరుపుతూ అక్కడ ఉన్నటువంటి వారి పరిస్థితులను తెలుపుతూ వారి కుటుంబాలు ఎటువంటి అయోమయం పడకుండా ఆందోళన వ్యక్తం చెందకుండా ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పరిస్థితులకు అనుకూలంగా మెదులుకోవాలని వారు కోరారు. అత్యవసర పరిస్థితులలో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా జన్నారం మండల తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి అండగా ఉంటుందని ఈ వేదికగా మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మండల కమిటీ గల్ఫ్ కార్మికులకు బోరసా గా దైర్యంగా ఉండాలని వారు కోరారు.





# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

## ఎమ్మార్పీఎస్ నాయకులు కేతపాగ శివకృష్ణ

**చిన్నంబావి మండలం మన నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కేతపాగ శివకృష్ణ, మాట్లాడుతూ ఎస్సీ, ఏ, బి, సి, డి, వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కేతపాగ శివకృష్ణ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవ పోరాటం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు, అని కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందినప్పుడే దేశం నిజంగా సస్యశామలం అవుతుంది అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం మాదిగ సమాజం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువ లేనివని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తి మహానీయుడు, దార్శకుడు, పోరాటయోధుడు, మడమ తిప్పని వ్యక్తి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ విజయం అని సందర్భంగా అన్నారు. మాదిగ ఉద్యమానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ప్రత్యేకంగా హృదయపూర్వకంగా కొనియాడారు. మాదిగలలో చైతన్యం నింపి, వర్గీకరణ ద్వారా న్యాయం సాధించాలనే లక్ష్యంతో నిరంతరం పోరాడిన ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమం మనకు ఆత్మవిశ్వాసాన్ని, హక్కుల కోసం ప్రశ్నించే ధైర్యాన్ని నేర్పింది అని ఈ సందర్భంగా అన్నారు. ఆయన చూపిన బాటలోనే మాదిగ సమాజం ముందుకు సాగాలి" అని చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కేతపాగ శివకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పోరాటం లో భాగంగా మాదిగ బిడ్డలు అమరులైన వారికి అమరవీరులు సంస్మరణ దినోత్సవ వారికి ఇవే నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

## ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అధికారంలోకి వస్తే మహిళలకు సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించి వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున పాటు పడతామని చెప్పి హామీలు ఇచ్చి గెలిచిన రెండు సంవత్సరాల్లో ఇచ్చిన హామీలకు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి విమర్శించారు. ఆదివారం ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఒక్కరోజు సభ్యత్వ కార్యక్రమాన్ని భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి ఐద్వా నాయకత్వంతో కలిసి సభ్యత్వం చేర్పించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కానుక పేరుతో కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని,మహాలక్ష్మి కింద నెలనెలకు మహిళలకు రూ. 2500 ఇస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు, బీడీ కార్మికులకు,ఒంటరి మహిళలకు వితంతువులకు పింఛన్ పెంపు వంటి హామీలేవి అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదని అన్నారు. డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని నేటికీ ఇవ్వడం లేదని, గ్యాస్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా అమలు చేయలేదని కేవలం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు చేయడం లేదని ఈ ఆర్టీసీ బస్సు కూడా అన్ని గ్రామాలకు రావడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద దాడులు,దౌర్జన్యాలు, హత్యలు,అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. నాటి మనువాద సిద్ధాంతాన్ని మళ్లీ తీసుకొచ్చి మహిళలను వంటింటికే



పరిమితం చేయాలనే ఆలోచనలను చేస్తున్నదని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, విషయము పథకాల అమలు కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల సహాయ కార్యదర్శి కొండ హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షురాలు కూకుట్ల చొక్కాకుమారి, గ్రామానికి సంబంధించిన కొండ శోభారాణి,రాంపల్లి కృష్ణవేణి, రాంపల్లి కలమ్మ, ఎడ్ల జ్యోతి,ఎడ్ల పుష్ప,ఎడ్ల సునీత,ఆకారం తులసమ్మ, బొజ్జ హేమలత,మెరుగు సుశీల,మెరుగు మహేశ్వరి, గౌటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# 2,50,000మంజూరు చేయించి బాధితుడి ఇంటికి వెళ్ళి అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**జన్నారం1మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సీఎంఆర్ఎఫ్ ద్వారా బోథ్ నియోజకవర్గంలోని బోథ్ మండలంలోని కస్గుట్ట గ్రామానికి చెందిన దుబ్బ శంకర్ కి రూ 2,50,000 ఎల్ ఓ సిమంజూరు చేసి ఆదివారంవారి ఇంటికి వెళ్లి అందించారు.



# 500 రూపాయలకే లక్కీడ్రా ద్వారా ఇంటి ప్లాట్లు, ఇస్తామన్నా వ్యక్తులపై కేసు నమోదు

**నెక్కొండ 01 మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

500 రూపాయలకే లక్కీ డ్రా ద్వారా ఇంటి ప్లాట్లు, బహుమతులు ఇస్తామన్నా వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల మేరకు 01 మార్చి 2026 ఆదివారం మధ్యాహ్నం తమ సిబ్బంది పోలీస్ హెడ్ కానిస్టేబుల్ అక్బర్ పాషా, పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి, పోలీస్ కానిస్టేబుల్ స్వామి మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నెక్కొండ పట్టణ కేంద్రమునకు చెందిన మెరుగు విజయ్ (47) తండ్రి దూడయ్య ఫోన్ నంబర్ 9885720265 మరియు జన్ను రవి (38) తండ్రి రత్నం ఫోన్ నంబర్ 9618929953, అప్పలరావుపేట గ్రామానికి చెందిన కొయ్యడ శ్రీనివాస్ (40) తండ్రి సమ్మయ్య ఫోన్ నంబర్ 9676361652, నెక్కొండ తండాకు చెందిన బానోతు శ్రీకాంత్ (28) దశ్రు ఫోన్ నంబర్ 6300386721 అనే నలుగురు వ్యక్తులు గ్రామ శివారులోని ఎస్ఆర్ఆర్ టౌన్ షిప్ నెక్కొండ వెంచర్ లో ఎలాంటి అనుమతి లేకుండ అక్రమంగా 500 రూపాయలకే ప్లాట్లు మరియు విలువైన బహుమతులు ఇస్తామని నమ్మించి ఒక్కొక్క వ్యక్తి నుండి 500 రూపాయల చొప్పున వసూలు చేస్తూన్న నలుగురు వ్యక్తులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 01**

గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందిన నల్గొండ జిల్లా చండూర్ మున్సిపాలిటీకి చెందిన కొలుగూరి వెంకటేశ్ పార్థివ దేహాన్ని కాంగ్రెస్ పార్టీ 7 వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మ వెంకన్న సందర్శించి పూలమాలవేసి 10 వేల రూపాయలు,సగర సంఘం రాష్ట్ర నాయకులు కల్లెట్ల మారయ్య 5 వేల రూపాయలు,బిజెపి నాయకులు దోటి కిరణ్ 10 వేల రూపాయలు మృతిని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్,బిజెపి నాయకులు అన్నేపర్తి యాదగిరి,కల్లెట్ల రవి మోగదాల దశరథ, ధోటి శివ,నల్ల సత్యనారాయణ,మొగుదాల వెంకన్న, కల్లెట్ల పాండు,శేఖర్,ధోటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# రిటైర్డ్ ఆర్మీ జవాన్ సన్మానం

**జన్నారం ఒక్కటే మార్చి మన నేషనలిస్ట్ వాయిస్**

పరిస్థితి 16 సంవత్సరాల నుండిఆర్మీ జవాన్ గా విధులు నిర్వహించి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన రోటి గూడ గ్రామానికి చెందిన గోనె ప్రభాకర్ కు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. 16 సంవత్సరాలు ఆర్మీలో సేవలందించి రిటైర్డ్ అయినా సందర్భంగా జన్నారంలో భారీ ర్యాలీ నిర్వహించి నా అనంతరంఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం దళిత సంఘాలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





# సమయం ఇవ్వకుండా ఇల్లు కూల్చడం దారుణం

## నాగర్ కర్నూల్ లో కుల వివక్షతకు పసిపాప బలి అమానుషం

### రాజేష్ లాక్అప్ డేత్ పై విచారణ చేయించాలి

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1 :**

ఇందిరమ్మ రాజ్యమని , పేదల ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగుమట్లలో సమయం ఇవ్వకుండా తెల్లవారుజామునే పేదల ఇల్లు కూల్చడం దారుణమని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం వెలుగుమట్ల భూదాన బాధితులను పరమార్శించిన అనంతరం సంఘం జిల్లా కార్యాలయంతో మీడియాతో మాట్లాడారు. భూదాన భూములు అంటే పేదల భూములనీ అలాంటి భూములనుండి పేదలను ఇల్లు కూల్చి , అక్కడినుండి గెంటి వేయడం బాధాకరమన్నారు. ఆ పేదలకు అక్కడే డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాగర్ కర్నూల్ జిల్లా లోని కుమ్మెర గ్రామంలో గల మల్లన్న జాతర ఒక చిన్నారి నుంచి వేసిన కుల వివక్షతపై , అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్రవర్ణాల కారణంగా వ్యవస్థ వారికి వెన్నుదన్నుగా నిలిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి ఎక్స్గ్రేషియే , ప్రభుత్వ ఉద్యోగం , ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లాకప్ డెత్ గురైన రాజేష్ కుటుంబం ను కూడా ఆదుకోవటంతో పాటు ఈ విషయంపై సమగ్ర విచారణ చేపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూల్చివేతలు తప్ప నిర్మాణాలు లేవని , నియంతృత్వం తప్ప ప్రజాస్వామ్య కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితులు ఇలాగే ఉంటే గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కే. స్పందన , జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి ,జిల్లా కార్యదర్శి జర్పుల సుభద్ర , జిల్లా సహాయ కార్యదర్శి బి. త్రివేణి , నాయకులు నల్ల నాగమణి , ప్రమీల , ఝాన్సీ ,విజయ ,లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రీడలుమహిళా దినోత్సవ సందర్భంగా 4th క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

## మహిళా ఉద్యోగులకు ఉద్యోగులకు ఆటల పోటీలు





**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1,**

తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల ఖమ్మం జిల్లా కమిటీ మహిళా దినోత్సవ సందర్భంగా



స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం నాడు అత్యంత ఉత్సాహంగా మహిళా ఉద్యోగులకు జేమ్స్ ను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలను టెన్నికాయిట్ ఆడి ప్రారంభించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అందరూ మంచిగా ఉద్యోగం చేసి భవిష్యత్తులో ప్రమోషన్లు పొంది మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని ఉద్యోగులను ఈ సందర్భంగా కోరినారు అదే విధంగా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కు ఉన్న సమస్యలన్నీ ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో అన్ని పరిష్కరిస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి టీఎన్జీవో సధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు బుల్లెట్ శ్రీను, మోదుగు వేలాద్రి కారుమంచి శ్రీనివాసరావు రుక్మారావు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.బిక్కు సహాయ అధ్యక్షులు ఆర్ ఓదేలు కోశాధికారి ఎం అజ్మీర్బేగ్ కాంపాటి వెంకటరమణ జిల్లా కోశాధికారి వి కనకారావు ఎస్ కే జానీ మియా జి రాంబాబు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ ని సన్మానించడం జరిగింది

# ఖమ్మం వెలుగుమట్లలో భగ్గుమన్న భూదాన బాధితులు

అధికారుల తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ఫైర్!

"మా జాగలు మాకే కావాలి.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వద్దు".. కన్నీరుమున్నీరవుతున్న బాధితులు, నిలదీసిన ఎస్టీ కమిషన్.

కనీసం చంటిపిల్లలకు పాలు కూడా లేవు.. వెలుగుమట్లలో దయనీయ పరిస్థితులు, ప్రభుత్వ అధికారులపై బాధితుల ఆగ్రహం.

"ఆత్మహత్యే మాకు శరణ్యం".. వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన బాధితులు, అధికారులకు హుస్సేన్ నాయక్ సీరియస్ వార్నింగ్.

అంబేద్కర్ భవన్ కూడా ఖాళీ చేయమంటున్నారు..

నిలువనీడ లేక రోడ్డున పడ్డ బాధితులకు అండగా నిలిచిన జాతీయ ఎస్టీ కమిషన్.

**ఖమ్మం, బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01.**

ఖమ్మం జిల్లా వెలుగమట్ల ప్రాంతంలో భూదాన బాధితుల ఆవేదన కట్టలు తెంచుకుంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన సందర్భంగా బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థానిక అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వ్యవస్థపైనే తమకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేయడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. బాధితుల కన్నీటి గాథలు విన్న హుస్సేన్ నాయక్, అధికారుల సమన్వయ లోపాన్ని, నిర్లక్ష్యాన్ని తీవ్ర స్థాయిలో ఎండగట్టారు.బాధితులు తమకు కనీసం తినడానికి తిండి, త్రాగడానికి నీరు కూడా అందించడం లేదని హుస్సేన్ నాయక్ ముందు కన్నీరుమున్నీరయ్యారు. అధికారులు మాత్రం తాము రెండున్నరకే భోజనాలు పెడుతున్నామని బుకాయించే ప్రయత్నం చేయగా, బాధితులు ఆ వాదనను తీవ్రంగా ఖండించారు. కేవలం ఉన్నవారికే భోజనాలు అందుతున్నాయని, పేదలకు న్యాయం జరగడం లేదని వారు ఆరోపించారు. కనీసం చంటి పిల్లలకు పాలు కూడా దొరకని దయనీయ పరిస్థితి అక్కడ నెలకొందని ఒక మహిళా బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు. బాధితులు తాత్కాలికంగా తలదాచుకుంటున్న అంబేద్కర్ భవన్‌ను కూడా ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, దీనితో తాము రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోయారు. ప్రభుత్వం, ఎంఆర్ఓ, కలెక్టర్ల తీరుపై బాధితులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారి వల్ల తమకు ఎలాంటి న్యాయం జరగదనే నిర్వేదంలో మునిగిపోయారు. పదేళ్ల క్రితం తాము ఇక్కడికి వచ్చామని, ఇప్పుడు తమకు ప్రభుత్వం ఇస్తానంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఏమాత్రం వద్దని బాధితులు తేల్చి చెప్పారు. తమ



సొంత జాగలు మాత్రమే తమకు తిరిగి ఇచ్చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు, అన్యాయాన్ని తట్టుకోలేక కొంతమంది బాధితులైతే ఏకంగా భార్యాభర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి నెట్టబడ్డామని తమ ఆవేదనను వెళ్లగక్కారు.పరిస్థితి తీవ్రతను, బాధితుల ఆక్రందనలను ప్రత్యక్షంగా చూసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బాధితులకు వెంటనే భోజనాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను గట్టిగా ఆదేశించారు. బాధితులు చెబుతున్న సమస్యలకు, అధికారులు ఇస్తున్న సమాధానాలకు మధ్య ఎలాంటి పొంతన లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, దొంగల సత్యనారాయణ, పివి రమేష్, నున్న రవికుమార్,పుల్లారావు యాదవ్, రవి రాథోడ్, వీరవెల్లి రాజేష్, దొడ్డ అరుణ, శ్యాం రాథోడ్, జ్వాల నరసింహారావు, ఏలూరు నాగేశ్వరరావు, అత్తి విజయ రెడ్డి, ఒకదాని రామకృష్ణ , జాటోత్ మధు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకుల ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 1. మన నేషనలిస్ట్ వాయిస్ .**

పాల్మాకుల ప్రీమియర్ లీగ్ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన జట్టుకు స్థానిక సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ బహుమతులు అందజేశారు. పాలమాకుల గ్రామంలో నిర్వహించిన లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. కట్కూరి కోటేశ్వర్ గౌడ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నిర్వహించే టోర్నమెంటుల ద్వారా యువకులలో దాగి ఉన్న నైపుణ్యత వెలుగులోకి వస్తుందని అన్నారు. క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని తాను అందించడానికి సిద్ధంగా ఉన్నానని క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పాలమాకుల ప్రీమియర్ లీగ్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలకు బహుమతులు అందజేసిన కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ . డిప్యూటీ సర్పంచ్ గూడపు కుమార్ . వార్డు సభ్యులు ప్రేమ్ కుమార్. రాకేష్ . చంద్రశేఖర్ . గ్రామ నాయకులు ప్రభాకర్. మనోజ్. ఉత్తం కుమార్. శ్రీకాంత్. అలోక్. రాజు. అజీమ్. ఇర్షద్. గిరీష్ గ్రామ యువకులు పాల్గొన్నారు.




# గొల్లగూడ టిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక కమిటీలో యువతకు పెద్దపీట

## గ్రామంలో అందరిని కలుపుకొని పనిచేస్తామన్న యువకులు

**రంగారెడ్డి జిల్లా మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1**

చేవెళ్ల మండలం గొల్లగూడ లో ఆదివారం నాడు బీఆర్ ఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో యువతకు పెద్దపీట వేశారు యువతతో గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్ని రంగాలలో యువత ముందుండి నడిపిస్తుంది అందుకని గ్రామ టిఆర్ఎస్ నాయకులు యువతకు అవకాశం కల్పించింది గొల్లగూడ గ్రామం వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్మోహన్ గౌడ్ ను వైస్ ప్రెసిడెంట్ గా మురహరి ని యూత్ ప్రెసిడెంట్ గా మల్లేశ్ ని వైస్ ప్రెసిడెంట్ గా శశివర్ధన్ ను గ్రామ పెద్దలు,ఉప సర్పంచ్ ఇంజమూరి రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,మండల అధ్యక్షుడు పసులది ముకుందం గౌడ్,మనోహర్ గౌడ్,మాధవ్ గౌడ్ గారు,నరేందర్ గౌడ్ గారు కరెనోళ్ల రామచంద్రయ్య,అంజయ్య,గోపాల్ ,తూర్పు సత్తయ్య ,విజయకుమార్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, మొండివాగు రాజు,ఊరెళ్ల శంకర్,ఎం మహేందర్,నాగుల ఆంజనేయులు అల్వాల్ కుమార్ చెవుల మాణిక్యం పీ శ్రీనివాస్ గౌడ్,పైలు మహేందర్ బంటు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు,



# రేపు స్వర్ణగిరి క్షేత్రం కవాట బంధనం కేతు గ్రహస్థ సంపూర్ణ చంద్రగ్రహణం

విలేకరుల సమావేశంలో తెలిపిన ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణా చార్యులు

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01**



యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో కేతు గ్రహస్థ సంపూర్ణ చంద్ర గ్రహణాన్నీ పురస్కరించుకొని మార్చి మూడో తారీఖు నాడు ఆలయంలో స్వామివారి దర్శనాలం నింటిని భక్తులందరికీ నిలిపివేయడం జరుగుతుంది. 03వ, తారీఖు సుప్రభాత సేవ స్వామివారి నిత్య కైంకర్యాలంటిని సంపూర్ణం చేసుకుని స్వామి వారి ఆలయాన్ని కవాట బంధనం చేయడం జరుగుతుంది. తదుపరి తేది 4 బుధవారం రోజున శుద్ధి పుణ్య ఆవాచన లాంటి కార్యక్రమాలు , ఆలయం ప్రాంగణం మొత్తం సంప్రోక్షణ చేసుకున్న పిదప మధ్యాహ్నం 2 గంటల 30. నిమిషాల నుండి స్వర్ణగిరిషుని దర్శనాలు పునర్ ప్రారంభం చేయడం జరుగుతుందని స్వర్ణగిరి ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# మధ్యాహ్నా భోజన పథకం అమలులో యాదాద్రి భువనగిరి జిల్లా ముందంజ

"రాష్ట్ర స్థాయి సత్కారం అందుకున్న డీఈఓ"

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మర్చి 01**

యాదాద్రి భువనగిరి జిల్లా, మధ్యాహ్నా భోజన పథకం (ప్రధాన మంత్రి పోషణ్) అమలులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన యాదాద్రి భువనగిరి జిల్లా మరోసారి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది, జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ 2025-26 సంవత్సరానికి గాను ఎం.డి.ఎం / పీ.ఎం. పోషణ్ పథకాన్ని స్మార్ట్, వినూత్న, సమర్థవంతంగా అమలు చేసినందుకు రాష్ట్ర స్థాయి సత్కారం అందుకున్నారు, శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని పాఠశాల విద్యా డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డా. నవీన్ నికోలస్, రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఇద్దరు జిల్లా విద్యా అధికారులు (ఐజూం), ఇద్దరు మండల విద్యా అధికారులు (వీజూం), ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ముగ్గురు ప్రధానోపాధ్యాయులు, ఒక కంప్యూటర్ ఆపరేటర్, రెండు స్వయం సహాయక బృందాలను గుర్తించి సన్మానించారు, రాష్ట్ర స్థాయిలో సత్కారం పొందిన ఇద్దరు డీఈఓలలో యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన కందుల సత్యనారాయణ తొలి స్థానంలో నిలవడం విశేషం, పథకం అమలులో వారి ప్రశంసనీయమైన పనితీరు, అంకితభావం, క్షేత్ర స్థాయిలో సమర్థ నిర్వహణకు ఈ గౌరవం లభించింది, ఈ సందర్భంగా డైరెక్టర్ డా. నవీన్ నికోలస్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందిలో జవాబుదారీతనం, ఉత్తమతను పెంపొందించడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు పోషకాహార మద్దతును మరింత బలోపేతం చేయడంలో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్) ఎం. మదన్మోహన్, అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పాల్గొని అభినందనలు తెలిపారు.



# మదర్ డైయిరీ అభివృద్ధికి కృషి చేయనున్న నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

మదర్ డైయిరీ అభివృద్ధికి నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు కృషి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

**మన నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01**

గుజరాత్ లో నేషనల్ డైయిరీ బోర్డు ఛైర్మన్ డాక్టర్ మినేశ్,తో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,విజయ డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి,మదర్ డైయిరీ చైర్మన్ మధుసూదన్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.మదర్ డైయిరీ సంస్థ బలోపేతం ద్వారా పాల ఉత్పత్తిదారులకు మెరుగైన ధరలు,వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.డైయిరీ రంగం అభివృద్ధి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుందని,రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నేషనల్ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు సహకారంతో మదర్ డైయిరీ విస్తరణ,సాంకేతిక ఆధునీకరణ,బలోపేతం వంటి చర్యలు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రైతులకు శిక్షణ,పశుసంవర్ధక సేవలు,మార్కెటింగ్ సదుపాయాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి రంగంలో స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మదర్ డైయిరీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



## దోస్త్ మేరా దోస్త్ పదవ తరగతి 1994 మిత్ర బృందం ఆధ్వర్యంలో శంకర్పల్లి చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ కు సన్మానం

**రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 1**

శంకర్పల్లి మున్సిపల్ లో ఆదివారం నాడు దోస్త్ మేరా దోస్త్ 1994 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి మనలో ఒక్కొక్కరు ఒక రంగంలో తమ తమ స్థాయిలో గుర్తింపు చెందిన వారికి సన్మానం చేయడం జరిగింది 1994 బ్యాచ్ లో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా సాతప్రవీణ్ కుమార్ చైర్మన్ బాధ్యతలు చేపట్టినందుకు సన్మానం చేయడం ఎంతో ఆనందంగా భావించడం జరిగింది మరియు అదే ఎన్నికల్లో 1 వాడులో కౌన్సిల్గా ఎర్రోళ్ల ఆనంద్ గెలుపొంది నందుకు సన్మానం చేయడం జరిగింది మరియు చందిప్ప గ్రామంలో ఉప సర్పంచ్ గా గెల్పొందిన నర్సింలు మరియు సింగపురం గ్రామానికి చెందిన పోలీస్ డ్యూటీ చేసి ఖైదీలను ప్రాణాలకు తెగించి పట్టుకున్నందుకు అతనికి సన్మానం చేయడం జరిగింది. అలాగే సంతోష్ కుమార్ కూడా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మిరియాల రామకృష్ణ బుల్కాపురం మహేందర్ రెడ్డి రాజు పంతులు అంజిరెడ్డి మంగల్ లక్ష్మణ్ తోట సంతోష్ సతీష్ కుమార్ రాజేశ్వర్గౌడ్ రాజు నాయక్నర్సింలు వెంకటేశ్వరరావు రాజశేఖర్ కృష్ణ యాదవ్ శ్రీరామ్ రెడ్డి ప్రభాకర్దోస్త్ మేర దోస్త్ బ్యాచ్ 1994 సభ్యులందరూ పాల్గొని వారి అభిప్రాయాలు తెలపడం జరిగింది






## చౌదరి గూడ మల్లన్న కళ్యాణంలో పాల్గొన్న పెద్ద షాపూర్ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 1. మన నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ మండలంలోని కవ్వగూడా గ్రామంలో ఆదివారం జరిగిన మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకల్లో పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ప్రతి ఏటా స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారని ఈ ఆలయాన్ని దినదిన అభివృద్ధి చేయడం కోసం నిర్వాహకులు చేస్తున్న కృషికి అందరూ అండగా నిలవాలని కోరారు. కోరిన కోరికలు తీర్చే మల్లన్న ఆలయంలో పూజలు చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. పవిత్రమైన మల్లన్న స్వామి ఆలయాన్ని భక్తులందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆలయ పరిసరాలలో భక్తులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. సత్యనారాయణ గౌడ్ తో పాటు ఉపసర్పంచ్ నందు ముదిరాజ్. గ్రామపంచాయతీ సభ్యులు జిల్లా శ్రీనివాస్ కేశంపేట నవీన్ కేశంపేట. శ్రీనివాస్. కృష్ణ .కార్తీక్. సాయి తదితరులు పాల్గొన్నారు



## కేటీఆర్. కార్తీక్ రెడ్డిలను కలిసిన రాఘవేందర్

**శంషాబాద్. మార్చ్ 1. మన నేషనలిస్ట్ వాయిస్ .**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని ముచ్చింతల నాయకుడు జొన్నాడ రాఘవేందర్ ఆదివారం కలుసుకున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ముచింతల గ్రామ సర్పంచ్ గా స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన పాలమాకుల సింగిల్ విండో మాజీ డైరెక్టర్ జొన్నాడ రాఘవేందర్ ఆదివారం ఆ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల తారక రామారావు. పట్లోళ్ల కార్తిక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కార్తీక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో జరుగుతున్న మూసి నిర్వాసితుల ఆందోళన కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి కేటీఆర్ ను కలిశారు.



# మరోసారి ప్రజాబంధువు గా బడుగు బలహీన వర్గాలకు అండగా మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్

### పీడిత ప్రజల నాయకులు, పేదల పక్షపాతి స్వర్గీయ క్రీ. శే. పల్లా జాన్ రాములు కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు, యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా కంటి వైద్య శిబిరం" మరియు "రక్తదాన శిబిరానికి" భారీ స్పందన తో విజయవంతమైంది

**ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 01**

ఖమ్మం ప్రముఖ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం లో పల్లా కిరణ్ చే నిర్వహించబడిన "ఉచిత మెగా కంటి వైద్య శిబిరము" మరియు రక్తదాన శిబిరం భారీగా విజయవంతమైంది. ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు పాల్గొని, నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు మరియు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు.పల్లా కిరణ్ పిలుపుతో పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ ని సేకరించి, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పల్లా కిరణ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి "వాసన్ ఐ కేర్" నుంచి నిపుణులైన వైద్యులు, సిబ్బంది వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.








# ఘనంగా కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు







**రాజేంద్రనగర్: మన నేషనలిస్ట్ వాయిస్**

రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్, రాజేంద్రనగర్ చౌరస్తాలలో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ చౌరస్తాలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి అధ్యక్షతన ఏరోళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో లక్ష్మమ్మ, వీర్లపల్లి నవీన్ కుమార్, సరికొండ దుర్గేష్, బండ్ల నరేందర్, నగేష్, గిరిబాబు, తిరుపతి రెడ్డి, రవీందర్, సలీం, వెంకట్ రెడ్డి, తెప్ప అరుణ, మంజుల, అండాలు, దేవదాస్, గౌతమ్, కమల్, ఖాదర్ ,సుల్తానా, రజియా, ఉదయ్ కిరణ్ రెడ్డి, సాయితేజ, యాదగిరి అశ్వక్,రమేష్,అఖిరానందన్, సందీప్ రెడ్డి, ప్రతిక్ రెడ్డి, నవదీప్, దిలీప్, సంతోష్, పవన్ రెడ్డి, జనార్ధన్, విజయ్, హనుమాన్, లక్ష్మయ్య, లక్కీ, షఫీ, రాజేష్, దీపక్, సారంగపని తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో... శ్రీనగర్ కాలనీలోని కార్తీక్ రెడ్డి నివాసంలో జన్మదిన వేడుకలను సదాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు బద్ధం శ్రీకాంత్ రెడ్డి, రాగి చెట్టి ఆనంద్ రెడ్డి నోముల రాము యాదవ్ లు కార్తీక్ రెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాటేదాన్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో డివిజన్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున కార్తీక్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కోలన్ సుభాష్ రెడ్డి, సూర్యం, గుమ్మడి కుమార్, బండ రాజేష్ యాదవ్, కోరని రవీందర్, లక్ష్మీ రాజ్, శ్రీ వర్ధన్ రెడ్డి, వీర్లపల్లి నవీన్ కుమార్, నరేష్ యాదవ్, సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఏర్వ మహేష్, జీవన్ దాస్ లు ఉన్నారు.

## ఆన్ సైట్ ఎఫ్ఐ ఆర్ ద్వారా వచ్చిన ఫిర్యాదు ను స్వీకరించి దర్యాప్తు చేసిన అడ్డగూడూర్ ఎస్.ఐ.వెంకట్ రెడ్డి

**మన నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం మార్చ్ 01**


యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం తెలంగాణ పోలీసు శాఖ ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా సేవలు అందించడానికి ప్రవేశపెట్టిన కీలకమైన సంస్కరణ అయిన "ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ ని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం అడ్డగూడూరు పోలీస్ వారు తమకు వచ్చిన 100 కాల్ లో బొడ్డుగూడెం గ్రామానికి చెందిన పిర్యాదు దారు కురిమిల్ల ఉమా భర్త రాజ్ కుమార్ తనను తన అత్త పద్మ,మామ సోమయ్య లు శారీరకంగా వేధిస్తున్నారని అలాగే ఆదివారం మధ్యాహ్నం తన ఇంట్లోకి వచ్చి చేయి చేసుకున్నారని చెప్పగా వెంటనే స్థానిక ఎస్సై.వెంకట రెడ్డి,బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్,రాజశేఖరరెడ్డి లు పిర్యాదు దారాలు ఇంటి వద్దకు వచ్చి జరిగిన విషయం తెలుసుకొని పిర్యాది నుండి పిర్యాదు తీసుకోని అక్కడికక్కడే ఆన్ సైట్ ఎఫ్. ఐ.ఆర్ చేసి గ్రామ ప్రజల సమక్షంలో పిర్యాదు రాలికి అందచేసి దర్యాప్తు ప్రారంభించినాము అని ఎస్ ఐ తెలిపారు



## నేటి నుండి తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు ఎంతో చరిత్ర గలిగిన ఆలయం

**మన నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 01**

నల్గొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి స్వామి వారి కళ్యాణంతో ప్రారంభం కానున్నాయి.ఎంతో విశిష్టత కలిగిన ఆలయం.ఇక్కడి ఆలయంలో రెండు గోపురాలు,రెండు శివలింగాలు,రెండు గణపతి విగ్రహాలు, రెండు స్వాగత ద్వారాలు, రెండు కోనేరులు, ఇవి ఇలాంటి విశిష్టత కలిగిన ఆలయం ఎక్కడ లేదు.ఎంతో చరిత కలిగిన ఇక్కడి కోనేరు ఎంతో విశిష్టమైనది ఇప్పటివరకు కోనేటి లోతు ఎవరు కనుగొనలేకపోయారు కోనేటిలో స్నానం చేసిన సర్వ రోగాలు నివారించబడును అని,పంట పొలాలలో పైరు కు తెగులు తగిలిన కానీ కోనేటిలో నీటిని తీసుకెళ్లి చల్లితే చీడపురుగు పోతుందని అంతేకాకుండా, కాశీలో స్నానం చేస్తే ఎంత అయితే పుణ్యం వస్తుందో ,ఈ కోనేటిలో స్నానం చేస్తే అంతే పుణ్యం ఉంటుందని చరిత్ర చెబుతున్నది.



# సౌదీ అరేబియా మదీనా సమీపంలో బాధితులకు పరిహారం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి.

**హైదరాబాద్, ప్రతినిధి,మార్చి 1 మన నేషనలిస్ట్ వాయిస్ :**

సౌదీ అరేబియా మదీనా సమీపంలో బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పరిహారం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి వారికి చెక్కులను అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అందుకే అందర్నీ సచివాలయానికి పిలిచి పరిహారం అందించామని చెప్పారు. ఈ ప్రభుత్వం మీది. ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని ముఖ్యమంత్రి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగినట్లు తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపామని గుర్తుచేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనా పంపించామన్నారు. అక్కడి భారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్ బఖీలో చేయించిన విషయాలను గుర్తుచేశారు. నవంబర్ 17, 2025 న మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున, గాయపడిన ఒకరి కుటుంబానికి రూ. 3 లక్షల పరిహారం అందించారు. దేశం బయట జరిగే ప్రమాదాల్లో మృతిచెందిన వారికి ప్రభుత్వాలు పరిహారం చెల్లించే విధానం లేనప్పటికీ, ప్రభుత్వం మానవతా దృక్పథంతో సహాయం అందించాలని నిర్ణయం తీసుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇటీవల నాంపల్లి అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించామన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009 సంవత్సరం



నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకు పంపుతున్నానని చెప్పారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మత పెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ , ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , మహమ్మద్ షబ్బీర్ అలీ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ , హజ్ కమిటీ ఛైర్మన్ ఖుస్రో పాషా , తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సోసిట్ వైస్ ఛైర్మన్ ఫహీం, ఖురేషి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ పాల్గొన్నారు.

# వీధి బాలలు, తల్లిదండ్రుల సంరక్షణ కరువైన బాలలు మనోధైర్యం కోల్పోకుండా జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి:

### వీధి బాలల క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**తెలంగాణ మార్చి 1 మన నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

రెయిన్ బో హోంస్ ప్రోగ్రాం నెట్ వర్క్ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సంస్థల సంరక్షణలో ఉన్న వీధి బాలలు, తల్లిదండ్రుల సంరక్షణ కరువైన బాలలకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన క్రీడా పోటీలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడా పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలలు మనోధైర్యం కోల్పోకుండా కష్టపడి జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని చెప్పి, వీధి బాలలు, తల్లిదండ్రుల సంరక్షణ కరువైన బాలలకు అండగా ఉంటున్న స్వచ్ఛంద సంస్థలను మనస్ఫూర్తిగా అభినందించారు .బాలల ఉన్నతికి ఎమ్మెల్యే వ్యక్తిగతంగా కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. అనంతరం బాల్య వివాహ ముక్త్ భారత్ రథాన్ని జెండా ఊపి ప్రారంభించి, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,ఎవరూ వాటిని ప్రోత్సహించవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు అనురాధ,శ్రీలత, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# మఠాలు, పీఠాలపై దాడులు సహించం

### వీహెచ్ పీ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి

### ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడితే హిందూ సమాజం తిరగబడుతుందని హెచ్చరిక

### మఠంపై దాడులకు దిగడం హిందూ భక్తుల విశ్వాసాలను గాయపరచడమే..!

### స్వామీజీలను అవమానించేలా చర్యలు చేపట్టడం

### తీవ్ర అభ్యంతరకరమని ఆక్షేపణ

### పీఠం భూముల పరిరక్షణకు ప్రత్యేక జీవోను

### విడుదల చేయాలని డిమాండ్

**హైదరాబాద్, మార్చి 01: మన నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలోని మఠాలు, పీఠాలపై దాడులు సహించబోమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి హెచ్చరించారు. భాగ్యనగర్ శివారు ప్రాంతమైన కోకాపేట శారద పీఠం భూములపై ప్రభుత్వ చర్య తీవ్ర నేరమన్నారు. ఆదివారం మధ్యాహ్నం శారద పీఠాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బృందాలు పరిశీలించాయి. ఈ సందర్భంగా పీఠాధిపతి స్వాత్మానంద స్వామి గారితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన తీరును విశ్వహిందూ పరిషత్ నాయకులకు స్వామీజీ వివరించారు. ఈ సందర్భంగా పగుడాకుల బాలస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మఠాలు,





పీఠాలు, మందిరాలపై దాడులు చేస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు వత్తాసు పలుకుతూ హిందూ మందిరాలపై దాడులకు పాల్పడితే బుద్ధి చెబుతామన్నారు. శారద పీఠంపై రాష్ట్ర ప్రభుత్వం పన్నిన కుట్ర హిందువుల విశ్వాసాలను గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలాన్ని లాక్కోవడానికి ప్రయత్నించిన ప్రభుత్వం వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పుడు నివేదికల ఆధారంగా హిందువుల విశ్వాసాల పై దాడికి పాల్పడితే రాజ్యాంగం హర్షించదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మద్దతుగా హిందూ స్వామీజీలను హింసిస్తే హిందూ సమాజం తిరగబడుతుందని బాలస్వామి హెచ్చరించారు. శారదా పీఠం స్థలాన్ని లాక్కోవాలని జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకొని, పీఠం భూములను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ పీఠం భూములపై ఏకపక్ష చర్యలు తీసుకోవడం అనేది హిందూ ధార్మిక భావోద్వేగాలను దెబ్బతీయడమేనని ఆయన విమర్శించారు. శారద పీఠం కేవలం భూమి కాదని ,అది భక్తుల విశ్వాసానికి నిలయం అన్నారు. వేదాధ్యయనానికి కేంద్రంగా, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తున్న పీఠాలపై పగబట్టి కూల్చివేయడం హిందూ వ్యతిరేక చర్య అని అన్నారు. ధార్మిక సంస్థల భూముల విషయంలో ప్రభుత్వం పారదర్శకత పాటించాలన్నారు. స్వామీజీలతో, పీఠాధిపతులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో స్వామీజీల పాత్ర అపారమైనదని, వారిని అవమానించేలా లేదా వారి సంస్థల స్వయం ప్రతిపత్తిని హరించేలా చర్యలు తీసుకుంటే విశ్వహిందూ పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అనంతరం రాజ్యశ్యామల మాతను దర్శించుకుని పీఠం పరిసర ప్రాంతాలను, భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు రామారావు, రంగనాథ్, అంకిత్, మహేష్, శంకర్ తోపాటు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# హత్నూర మం, సాదుల్ నగర్ గ్రామం నుండి బీజేపీ లో భారీ చేరికలు..

### కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 1 మన నేషనలిస్ట్ వాయిస్ :**



బీజేపీ హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ గారి ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజమల్ల రెడ్డి ఆధ్వర్యంలో సాదుల్ నగర్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది యువకులు,గ్రామస్తులు వివిధ రాజకీయపార్టీల నాయకులు బీజేపీ పార్టీకి రావడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని మరియు అభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్నారని దేశం బీజేపీ పాలనంలోనే సుస్థిర పరిపాలన సాధ్యం అని రాబోయే తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ చందాపూర్ సర్పంచ్ రామరాజు బీజేపీ హాజరయ్యారు పార్టీలోకి గడ్డం రామరాజు బాన్సువాడ బిక్షపతి మణి గౌడ్ మాచునూరి దుర్గాప్రసాద్ పీట్ల శివసాయి శ్రీకృష్ణ సతీష్ అంకుశ్ బాలాజీ సునీల్ వెంకటేష్ అనిల్ మధు అఖిల్ అనిల్ బిక్షపతి లక్ష్మణ్ నవీన్ నరేష్ నితీష్ లక్ష్మణ్ ప్రవీణ్ రాజేష్ వెంకటేష్ గణేష్ రవి అజయ్ నిఖిల్ తదితరులు చేరారు



# బీరప్ప జాతర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మన నేషనలిస్ట్ వాయిస్ దినపత్రిక**


మనూర్ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప స్వామి వారి కళ్యాణం మరియు జాతర కార్యక్రమానికి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్, పండరి పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ భీమన్న,నాయకులు మన్నన్, గాల్ రెడ్డి, మల్లేష్, నర్సింలు, తదితరులు ఉన్నారు.



# ఎండపల్లిలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**జగిత్యాల ప్రతినిధి మార్చి 01,మన నేషనలిస్ట్ వాయిస్ :**

ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి వివేకానంద సర్కిల్ లొ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్సి వర్గీకరణ ఉద్యమంలొ అసువులు బాసిన మాదిగ అమరవీరులకు కోవతులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలొ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్,గజ్జెల రాజేశం,మంతెన శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, లింగంపల్లి జస్వంత్, మంతెన సురేష్,చెన్న సతీష్, మల్లేశం,మంతెన, చందు, బచ్చల వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్..

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చరిత్రలో ఒక మైలురాయి.

### త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ వల్లే పేద వారి సొంతంటి కల నెరవేరుతుంది.

**జమ్మికుంట, మార్చ్ 01, మన నేషనలిస్ట్ వాయిస్ :**

పేద వారి సొంతంటి కల కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, ఇప్పటికే మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లులు మంజూరు అయ్యాయని. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్లు కేటాయించి అర్హులైన అందరికి ఇల్లు కేటాయిస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో కొమ్ము స్వప్న-రమేష్ లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారున్ని శాలువాతో ఘనంగా సన్మానించారు ప్రణవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఇంటిని కూడా నిరుపేదలైన వారికి అందజేయలేదని, కనీసం కట్టిన ఇళ్లను కూడా పంచలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని. రానున్న రోజుల్లో మరిన్ని ఇళ్ల కేటాయింపుకు ముఖ్యమంత్రి,మంత్రుల సహకారంతో మరిన్ని ఎక్కువ ఇల్లులు నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల-వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ సదానందం, మాజీ ఎంపీపీ నేరేళ్ల రాజమల్లు గౌడ్, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఇరిగేషన్ అధికారులు, నాయకులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష

### -కే ఎల్ ఐ కాల్వ పురోగతిపై చర్చ

**దేవరకద్ర, మార్చి 1 మన నేషనలిస్ట్ వాయిస్ :**

మహబూబ్ నగర్ జిల్లా కేఎల్ఐ కాల్వ నుండి చేగుంట, వెల్కిచర్ల గ్రామాలకు సాగునీరు వెళ్లే కాలువకు సంబంధించి సోమవారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి లతోపాటు వెల్కిచర్ల మరియు చేగుంట గ్రామానికి చెందిన రైతులు ,నాయకులు ఇరిగేషన్ అధికారులతో ఆదివారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సాగునీరు వెళ్లే కాలువకు సంబంధించిన పరిహారం చెల్లిస్తామని చెప్పి, గత ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలువ తవ్వడం వల్ల,





భూమిని కోల్పోయి మోసపోయిన రైతులు కాల్వను పూడ్చివేశారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతుల బాధలను, మరియు సాగు నీరు అందక రైతులకు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ ఈ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కే ఎల్ ఐ కాల్వ నుండి వెలికిచర్ల గ్రామానికి సాగునీరు వెళ్లే కాలువ వల్ల భూమిని కోల్పోతున్న రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్రకటన పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ..సర్వే చేసి, కాల్వ పనులు మొదలు పెట్టడానికి అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యపై చొరవ తీసుకుని ఇరిగేషన్ అధికారులు మరియు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మహబూబ్ నగర్ డిప్యూటీ మేయర్ యం. సురేందర్ రెడ్డి లతో సమావేశం నిర్వహించి, సమస్యను పరిష్కరించిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వెల్కిచర్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656